
వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
సోమవారం 30, జనవరి, 2023 16 పేజీలు

## కనీవిని ఎరుగని రీతిలో కమలాపూర్ అభివృద్ధి



ఏర్పట్లను పరిశీలించిన మంత్రి దయాకర్‌రావు 8లో..




- చేతిరాతల పహాణి నమోదుకు చేతులేత్తిన అధికారగణం
- అన్నదాతలకు లభించని ఐదేళ్ల పహాణి రికార్డులు
- నిత్యం గందరగోళంగా మారుతున్న రెవిన్యూ శాఖ
- విధానపరమైన నిర్ణయాలు ప్రక్షాళన జరగాల్సిందే

# ఫలించని భూ రికార్డుల ప్రక్షాళన

2 లో..

గత ఐదేళ్లుగా చేతి రాతల పహాణిల నమోదు వివరాలు లేకపోవడం, ఈ మధ్య కాలంలో మార్పులు జరిగిన భూముల వివరాలు అన్‌లైన్ పహాణిలో లభించక పోతుండడంతో ఎవ్వరి నుంచి భూములు ఎలా మారిందో తెలియని అయోమయ పరిస్థితులు నెలకోన్నాయి. విధానపరమైన నిర్ణయాలు క్షేత్రస్థాయిలో పూర్తిగా ప్రక్షాళన జరగాల్సిందే.. అలా జరగకుండా ఎన్ని సంస్కరణలు చేపట్టినా ప్రయోజనం శూన్యం. చేతి రాతల పహాణి నమోదుకు రెవెన్యూశాఖ చేతులెత్తేయడంతో జిల్లా వ్యాప్తంగా గత 5 ఏళ్లుగా మీసేవ నుంచి కంప్యూటరీ పహాణిలు రైతులకులబించేవి. ఇటీవల ప్రభుత్వం ధరణి వెబ్‌సైట్‌కు శ్రీకారం చుట్టడంతో అన్‌లైన్‌లో గత 5ఏళ్లుగా దొరికే

**ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్:** రెవెన్యూ శాఖలో చేతిరాతల పహాణి నమోదులకు చాప చుట్టడడం.. భూమి కౌంటర్లు ఎత్తేయడం.. మీ సేవలో దొరకాల్సిన కంప్యూటర్ పహాణి రికార్డులు తొలగించడం, ధరణి వెబ్‌సైట్‌కు శ్రీకారం చుట్టడడంతో గ్రామాల్లో మరిన్ని సమస్యలకు తేరలేపినట్లయింది. ఇదిలా ఉంటే భూ రికార్డుల పక్షాళన పేరిట రెవెన్యూ యంత్రాంగం చేస్తున్న కృషి ఫలించడంలేదు. దీనికంతటికి ప్రధాన కారణం సిబ్బంది కోరతనే. మండల స్థాయిలో వచ్చే భూ సమస్యలను పరిష్కారించడానికి తహశీల్దార్ కార్యాలయాల్లో సిబ్బంది లేకపోవడంతో రోజు రోజుకూ సమస్యలు పంరిష్కారానికి నోచుకోకపోతుండడంతో రైతులు నిత్యం రైతులు కార్యాలయాల చుట్టూ చెప్పలరిగేలా తిరక తప్పడంలేదు.

## శ్రీనిధి లోన్స్ గోల్‌మాల్..?



2 లో..

- అధికారులు, సిబ్బంది కుమ్మకైన వైనం, లక్షల్లో స్వాహా
- లబోదిబోమంటున్న మహిళా సంఘాలు
- మహిళా సంఘాలకే తెలియకుండా డబ్బులు కట్ చేసిన వైనం
- సీఏని తొలగించాలని మహిళా సంఘాల ఆందోళన
- వివరాలు అడిగిన జర్నలిస్ట్‌లపై చిందులు వేసిన శ్రీనిధి అధికారులు

**కన్నాయిగూడెం ప్రభాతవార్త:** ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం లక్ష్మీపురం గ్రామంలో శ్రీనిధి లోన్స్‌లో గోల్‌మాల్ జరిగిందని మహిళా సంఘాలు, శ్రీనిధి అధికారులు పంచాయతీ పెట్టిన వైనం ఆదివారం లక్ష్మీపురం గ్రామంలో జరిగింది. గత కొన్ని నెలల నుంచి శ్రీనిధి లోన్లు కట్టిన వాళ్ళకే తెలియకుండా పొదుపు డబ్బులు కట్ కావడం, ఆన్లైన్‌లో ఒకరకంగా ఆఫ్‌లైన్‌లో ఒకరకంగా నగదు బదిలీలు చూపెట్టడంతో ఆసలు విషయం బయట పడిందని మహిళా సంఘాలు ఆరోపించారు.

## మేడారంలో నిరంతర వైద్య సేవలు..!!



16లో..

- కళ్యాణ మండపంలో తాత్కాలిక ఆసుపత్రి ఏర్పాటు
- జాతర పరిసరాలలో విడిది చేసే భక్తులకు సైతం వైద్య సేవలు
- అత్యవసర వైద్యానికి ములుగు, వరంగల్ తరలింపు
- జిల్లా వైద్యాధికారి అలెం అప్పయ్య వెల్లడి

# సిద్ధమవుతున్న చింతలగట్టు



8లో..

**గూడూరు, ప్రభాతవార్త**

సమ్మక్క పున్నమిగా చెప్పుకునే మాఘ శుద్ధ పౌర్ణిమ తిథి వనదేవతలను కొలుచుకునే భక్తులకు ఎంతో ప్రీతి పాత్రమైనది. సమ్మక్క, సారాలమ్మ తల్లులకు పూజలు చేసి మొక్కులు చెల్లించుకునేందుకు ఆరోజు కోసం ఎదురు చూస్తుంటారు. ఆ తిథి కలిసివచ్చే విధంగా ప్రతి రెండు సంత్సరాలకోసారి మేడారంలో నాలుగు రోజుల పాటుజరిగే ప్రధాన జాతర విశిష్ఠత

**1 నుండి మినీ జాతర.... నాలుగు రోజుల పాటు భక్తుల సందడి**

# శ్రీనిధి లోన్స్ గోల్‌మాల్?

(మొదటి పేజీ తరువాయి..)

### అధికారులు, సిబ్బంది కుమ్మకైన వైనం

శ్రీనిధి అధికారులు, కింది స్థాయి సిబ్బంది అందరూ కలిసి డబ్బులు స్వాహ చేయడం జరిగిందని ఆదివారం లక్ష్మీపురం గ్రామంలో నిర్వహించిన పంచాయతీలో మహిళా సంఘాలు ఆరోపించారు. ఆన్లైన్ పద్ధతిలో ఒకరకంగా నగదు బదిలీలు జరగడం, ఆఫ్‌లైన్‌లో ఒకరకంగా నగదు బదిలీ జరగడం ఏంటని మహిళా సంఘాలు అధికారులని నిలతీయడం జరిగింది. అసలు మహిళా సంఘాలకే తెలియకుండా డబ్బులు ట్రాన్స్ ఫర్ చేయడం ఏంటని అధికారులను మహిళలు ముక్కు సూటిగా ప్రశ్నలు వేయడంతో అధికారుల ఒకానొక సమయంలో మీ దిక్కు ఉన్న చోట చెప్పుకోండి అనే ధోరణిలో మాట్లాడటం ఆదివారం లక్ష్మీపురం గ్రామంలో చర్చనీయాంశం అయ్యింది.

### వేలల్లో కట్‌లక్షల్లో జమ

లక్ష్మీపురం గ్రామంలో ఇటు మహిళా సంఘాలకే తెలియకుండా వారి ఖాతాల నుంచి లక్షల్లో డబ్బులు బదిలీ కావడం ఏంటని పలువురు మహిళా సంఘాలనే విస్మయానికి గురి చేసింది. ఒక్కొక్క మహిళా సంఘాల నుంచి పదివేల నుంచి ఆరవై వేల వరకు కట్ చేసిన వైనం ఆదివారం ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కట్టని వాళ్ళ ఖాతాలను హోల్డ్ చేయవలసిన అధికారులు అదేమీ చేయకుండా కట్టిన వాళ్ళ ఖాతాల నుంచి డబ్బులు శ్రీనిధి సంస్థకై బదిలీ చేయడం జరిగిందని పలువురు చర్చించుకున్నారు. లక్ష్మీపురం గ్రామంలోని పలు మహిళా సంఘాల నుంచి సుమారు రూ.5లక్షల వరకు గోల్‌మాల్ జరిగిందని మహిళా సంఘాల పంచాయతీలో బయటపడటం మండలంలో చర్చకై దారితీసింది.

### లబోదిబో అంటున్న మహిళా సంఘాలు

శ్రీనిధి లోన్లు కట్టని వాళ్ళ దగ్గర నుండి డబ్బులు వసూల్ చేయడం జరుగుతుంది. కానీ కన్నాయిగూడెం మండలం లక్ష్మీపురం గ్రామంలో మాత్రం శ్రీనిది లోన్లు కట్టిన వాళ్ళ దగ్గర నుంచి డబ్బులు కట్ చేయడం జరిగిందని ఆదివారం లక్ష్మీపురం మహిళా సంఘాలు నిర్వహించిన పంచాయతీలో మహిళా సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టపడి కూలోనాలో చేసి తీసుకున్న శ్రీనిధి లోన్‌లు కట్టడం జరుగుతుందని పలువురు మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. కట్టని వాళ్ళని వదిలేసి కట్టిన వాళ్ళ దగ్గర నుంచి డబ్బులు కట్ చేయడం ఏంటని ఆదివారం రోజున పంచాయతీలో శ్రీనిధి అధికారులు ముందు మహిళా సంఘాలు లబోదిబోమన్నారు.

### సీఏని తొలగించాలని ఆందోళన

శ్రీనిధి లోన్‌ల విషయంలో నిర్లక్ష్యం వహించిన సీఏని తక్షణమే తొలగించి నూతన సీఏని నియమించాలని ఆదివారం మహిళా సంఘాలు ఆరోపించారు. లక్ష్మీపురం గ్రామంలో లోన్ల విషయం అవకతవకలు జరగడం నిజమే అని సీఏ స్వయంగా ఒప్పుకోవడం జరిగిందని మహిళలు సంఘాలు పేర్కొన్నారు.

### విలేకరులపై చిందులు వేసిన శ్రీనిధి అధికారులు

ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలో శ్రీనిధి లోన్‌ల విషయంలో అవకతవకలు జరిగాయని, ఆదివారం రోజున లక్ష్మీపురం గ్రామంలో పంచాయతీ జరుగుతున్న సమాచారం అందుకున్న కన్నాయిగూడెం విలేకర్ల బృందం వార్త కవరేజ్ కోసం లక్ష్మీపురం గ్రామం వెళ్ళాబు. దీంతో అధికారులను విలేకర్లు అసలు ఏం జరిగింది అని ఒక ప్రశ్న వేయడంతో కంగు తిన్న అధికారులు తమ సిబ్బంది, తాము చేసిన తప్పు ఎక్కడ బయట పడుతుందో అని వివరాలు ఇవ్వకపోక సభ్యసమాజం తలదించుకునేలా మండల అధికారి అయి ఉండి కూడా మీరు ఎవరూ, మీకు ఎందుకు వివరాలు ఇవ్వాలి, అసలు మీది ఏఊరు, మన ఊరేనా అని చిందులు వేశారు.



## బలమైన కార్మికోద్యమాలు నిర్మిద్దాం

### - సింగరేణి కాంట్రాక్టు కార్మిక హక్కులపై పోరాడుదాం

### - ఇఫ్టూ ఆలిండియా కార్యదర్శి ప్రదీప్

**కొత్తగూడెం, జనవరి 29 - ప్రభాతవార్త:**

సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ 7వ రాష్ట్ర మహాసభలు జిల్లా కేంద్రంలోని ఉర్దూఘర్‌లో జరిగింది. రాష్ట్ర మహాసభలకు, సింగరేణి వ్యాప్తంగా 11 డివిజన్లకు చెందిన కాంట్రాక్టు కార్మికులు వచ్చారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికులను ఉద్దేశించి భారత కార్మిక సంఘాల సమాఖ్య ఇఫ్టూ జాతీయ ప్రధాన కార్యదర్శి బి.ప్రదీప్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ... ఒకనాడు దేశ బొగ్గు పరిశ్రమ జాతీయ పరిశ్రమగా ఉండేని, ఈ రోజు దేశ ప్రయోజనాలను కార్పోరేట్లకు తాకట్టు పెడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్నటువంటి అనేక హక్కులను, సౌకర్యాలను, నాలుగు లేబర్ కోడ్‌లను కార్పోరేట్లకు అనుకూలంగా తేవడం సరికాదని అన్నారు. గత పోరాట అనుభవాలను సమీక్షించుకొని భవిష్యత్ పోరాటాలను రూపొందించుకోవాలని, తగు నాయకత్వాన్ని ఎంపిక చేసుకొని ముందుకు కదలాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలకు అమరవీరుల జెండాను రాష్ట్ర అధ్యక్షుడు బ్రహ్మానందం ఎగురవేయగా, అమరసంతాపాన్ని రాష్ట్ర కార్యదర్శి వెంకన్న ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో కందగట్ల సురేందర్, గౌని నాగేశ్వరరావు, మోత్కూరి మల్లికార్జున్, అశోక్, మొగిలి యాదగిరి, మల్లేష్, కోటిలింగం, అంజయ్య, శోభ, బుచ్చమ్మ పాల్గొన్నారు.

## ఫలించని భూ రికార్డుల ప్రక్షాళన

(మొదటి పేజీ తరువాయి..)

పహాణీలు లబించడంలేదు. కేవలం రైతు పట్టాదారి పాసుపుస్తకంలో నమోదు అయిన భూముల వివరాలు, 1బి రికార్డు వివరాలు మాత్రమే లబిస్తున్నాయి. దీంతో బ్యాంకుల ఎటువంటి రుణాలు పొందాలన్న ప్రస్తుత సంవత్సరం పహాణీతోపాటు గత 5ఏళ్లపహాణీ రికార్డులతోపాటు సదరు భూములు ఎవ్వరి నుంచి ఏలా పొందారో కూడిన వివరాలు తేవాల్సిందేనని బ్యాంకర్లు తేల్చిచెప్పుతుండడంతో రైతులు తీవ్ర అయోమయానికి గురవుతున్నారు.గత ఏడేళ్లుగా భూములు ఏలా ఎవ్వరినుంచి మారినాయో తెలిపే వివరాలు ప్రస్తుతం రెవిన్యూ శాఖ అధికారులు చెప్పలేని పరిస్థితి దాపురించింది. దీంతో గ్రామాల్లో భూసమస్యలకు మరింత ఆజ్యం పోసినట్లు అవుతుంది..గతంలో ప్రభుత్వం జారీ చేసిన భూమి యజమాన్య హక్కు స్థానంలో ఇటీవల నమూన 26 నింబంధన కింద కొత్త పట్టాదారు పాసుపుస్తకం భూమి యాజమాన్య హక్కు పత్రం జారీచేసింది. ఇదిలా ఉంటే గతంలో జారీ చేసిన భూమి యాజమాన్య హక్కు పత్రంలో 11 కాలములు ఉంటే దాన్ని ఇటీవల 6కాలములకు తగ్గించింది.11 కాలంలో గతంలో ఏదైనఒకరైతు భూమి మార్పిడి జరిగితే దానికి సంబంధించిన పూర్తి వివరాలు ఏ మార్పిడి ప్రకారం జరిగిందో అందులో పొందు పర్చేవారు. ప్రస్తుతం ఆ అవకాశంలేదు.. పైగా ఎవ్వరైనా రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లయితే సదరు రైతు భూమి వివరాలు,రిజిస్ట్రేషన్ డ్యాక్‌మెంట్ నెంబర్‌తో సహ భూమి యజమాన్య హక్కు పత్రంలో నమోదు చేసే అవకాశం ఉండేది.ప్రస్తుతం అటువంటి అవకాశం లేకుండా పోయింది. రైతు సెంట్ భూమి మారినా గతంలో పొందుపర్చిన భూమి వివరాల పేజీలను పూర్తిగా మార్చి కొత్తగా మరో పేజీలో నమోదు చేయాల్సి వస్తుండడంతో అనతికాలంలో మరో పాసుపుస్తకం పొందక తప్పని పరిస్థితి నెలకొన్నది. ఇదిలా ఉండగా ప్రస్తుతం ఏ రైతు అయిన భూమిని కొనుగోలు చేసినట్లయితే సదరు భూమి మార్పులు జరగలాంటే తోలుత తహశీల్దార్, తర్వాత ఆపరేటర్, సీనియర్‌అసిస్టెంట్,డిప్యూటీ తహశీల్దార్‌లు డిజిటల్ సంతకాలు చేసిన తర్వాత తిరిగి తహశీల్దార్ లాగింగ్ ఫైల్ వెళ్లాల్సి ఉంటుంది. అదే కంప్యూటర్ పహాణీలో పేర్లు నమోదులేని రైతు భూమి వివరాలు సరిచేయాలంటే జిల్లా స్థాయిలోని కలెక్టర్,జాయింట్ కలెక్టర్ స్థాయిలోడిజిటల్ సంతకం చేయాల్సి ఉండడంతో తీవ్ర జాప్యం జరుగుతుంది. ఇదిలా ఉంటే ప్రస్తుతం రెవిన్యూ సిబ్బంది వద్ద ఉన్న కంప్యూటరీ పహాణీలో జరిగిన పొరపాట్లను సరిచేసుకోవాడానికి సవరణల అవకాశాలను తహశీల్దార్లకే బాధ్యతలు కల్పిస్తే సత్వరమే రైతులకు న్యాయం జరగనుంది.ధరణీ వెబ్ సైట్ వచ్చిన తర్వాత ఏ సర్వేనెంబర్‌లోనైన రికార్డు ప్రకారం ఉండాల్సిన భూమి కంటే పొరపాటునా ఇప్పటికే కంప్యూటరీ పహాణీలో (అర్‌ఎస్‌అర్)గుంట భూమి ఎక్కువ ఉన్న కొత్తగా నమోదు కావాల్సిన భూముల వివరాలు నమోదు కావడంలేదు.. (అర్‌ఎస్‌అర్) కంటే ఎక్కువ ఉన్న భూమిని సదరు సర్వే నుంచి తోలగించాల్సిందే.ఈ ప్రక్రియ పూర్తి కావాలంటే జిల్లా స్థాయిలోని కలెక్టర్,జాయింట్ కలెక్టర్ స్థాయిల్లోని లాగింగ్‌లో సవరణలు జరగాలి.ఇదే పెద్ద తతంగం కాకుండా ఈ చేర్పులు,మార్పులు సైతం స్థానిక తహశీల్దార్ల స్థాయిలోనే పరిష్కారం అయ్యేలా మార్గదర్శకాలు చేయాల్సి ఉంది. కాగా గతంలో మాదిరిగా చేతి రాత పహాణీ వివరాలను తయారు చేసిన తరహాలో ప్రతి సంవత్సరం ఒక కటాఫ్ తేదిని పరిగణలోకి తీసుకోని ధరణి పహాణి వివరాలను ప్రింట్ తీసి విధిగా భద్ర పర్చుతే రైతులకు కొంత ప్రయోజనం కలుగుతుంది. అలాగే గతంలో మాదిరిగా భూములు ఏలా మార్పులు జరిగినాయో వివరాలు సైతం ధరణి సైట్‌లో లబించేలా సాఫ్ట్‌వేర్‌ను అఫ్‌డేట్ చేయాల్సి ఉంది. అలాగే గతంలో ఏలా అయితే మీ సేవాకేంద్రాల ద్వారా కంప్యూటరీ పహాణీలో లభ్యమయ్యేవో అదే తరహాలో ధరణి వెబ్‌సైట్‌ద్వారా అందేలా విధానపరమైన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది.అలాగే ప్రభుత్వం భూములను రీ సర్వే చేపట్టి ప్రస్తుతం ఉన్న సర్వే నెంబర్ల జోలికి వెళ్లకుండా పోజిషన్‌లో ఉన్న రైతువారి భూమి వివరాలను సర్వేయర్లతో కోలతలు చేయించి కొత్త సర్వే నెంబర్ల నమోదుకు చట్టబద్ధత కల్పిస్తే భవిషత్తులో గ్రామాల్లో ఎటువంటి భూ తగదాలు తలెత్తవ్.ప్రభుత్వం అటువైపు అడుగులు వేయకుండా ఎన్ని భూ ప్రక్షాళనలు చేపట్టిన ప్రయోజనం ఉండదదని పలువురు మేధావులు అబిప్రాయపడుతున్నారు.ప్రస్తుతం ధరణి పోర్టల్ ద్వారా రైతులు భూ సమస్యల పరిష్కారం నిమిత్తం వేలాది రుపాయలు చెల్లించి తమ సమస్యలను పరిష్కారించాలని గ్రీవెన్స్ రూపంలో అర్జీలు పెట్టుకుంటున్న రైతుల సమస్యలు మాత్రం తీరడంలేదు. దీనికంతటికి ప్రదాన కారణం ప్రస్తుతం రెవిన్యూ అధికారుల వద్ద గల 2013-14 సంవత్సరంలో గల పహాణీలో రికార్డులో సదరు భూముల వివరాలు ఉండకపోవడమే.రైతుల అర్జీలను పరిష్కారం చేయాల్సిన సిబ్బంది తహశీల్దార్ కార్యాలయంలో లేకపోవడంతో అర్జీలు కుప్పలు,తెప్పలుగా పేరుకపోతున్నాయి.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో సిబ్బందిని పూర్తిగా నియమించి ఎడిట్ ఆప్షన్‌ను తహశీల్దార్లకు ఇచ్చి తప్పులు జరిగితే అందుకువారినే భాధ్యులను చేస్తే సమస్యలకు కొంత పరిష్కారంలబిస్తుంది.



## మతతత్వ విధానాన్ని అడ్డుకోవాలి

### భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశం మనది

### రాజ్యాంగాన్ని ప్రతిష్టంగా అమలు చేయాలి

### రాష్ట్రంలో బీఆర్ఎస్‌తో పొత్తు పోతే... పోరాటం పోరాటమే

### విలేకరుల సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**ఖమ్మం, జనవరి 29, ప్రభాతవార్త :**

దేశంలో మతతత్వం విధానం రోజురోజుకు పెరిగిపోతుందని, అటువంటి విధానాన్ని అడ్డుకోవాల్సిన అవసరం ఉందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఆదివారం పేర్కొన్నారు. విభిన్న సంస్కృతులు సాంప్రదాయాలు కలిగిన మన దేశంలో మతపరమైన విధానాలను బిజేపీ, ఆర్ఎస్ఎస్ వంటివి ప్రజలలో రెచ్చగొట్టే ధోరణి అవలంబిస్తూ ఉన్నాయని ఆరోపించారు. లౌకిక ప్రజాస్వామ్యం కలిగిన ఈ దేశంలో రాజ్యాంగాన్ని పటిష్టంగా అమలు చేయాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రపంచ దేశాల్లో ఉన్న రాజ్యాంగాలను పరిశీలించి కోడీకరించి భారత రాజ్యాంగాన్ని డా॥ బీఆర్ అంబేద్కర్ రూపొందించారని, అటువంటి మహానుభావుడు రూపొందించిన రాజ్యాంగాన్ని మరీంత అమలు చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సంపన్నులకే కొమ్ముకాసే విధంగా ఉందని ఆధాని, అంబానీ వంటి వారికిని పెంచి పోసించేందుకు రూ. లక్షల కోట్లు దారా దత్తం చేస్తున్నారని విమర్శించారు. నరేంద్రమోడీపై రూపొందించిన డాక్యుమెంటరీని ఎందుకు నిలుపుదల చేయాల్సి వచ్చిందో ప్రజలకు సమాచారం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణాలో కేసీఆర్ ప్రభుత్వంతో తమ పార్టీ సానుకూల ధోరణిగా ఉందని, అయినా కూడా పోత్తులు పొత్తులే పోరాటం... పోరాటమేనని పేర్కొన్నారు. విధానపరమైన అంశాలలో కఠినంగా ఉంటామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, జిల్లా నాయకులు ఎస్‌కె మౌలానా తదితరులు పాల్గొన్నారు.

## గులాబీ సైనికులను గుండెల్లో పెట్టుకుంటా

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి29 :**

ప్రతి గులాబి సైనికుడిని గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటానని, రాష్ట్రంలో, దేశంలో సీఎం కేసీఆర్‌తోనే నిరుపేద కుటుంబాల్లో వెలుగులు అని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు పట్టణంలోని శేషగిరినగర్ నందు బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తకు అండగా ఉంటానని కష్టపడే వారికి అన్ని రకాలుగా ఆదరణ ఉంటుందన్నారు. ప్రజలు ప్రశాంతమైన పాలన కోరుకుంటున్నారని, అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షతోనే బీఆర్ఎస్ పార్టీ ఉద్భవించిందని అన్నారు. ప్రతి పల్లె, పట్టణంలో పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతుందని అంతర్గత రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పినపాక నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు. ప్రభుత్వం ప్రతి పల్లెలో మౌళిక సదుపాయాల కల్పనకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తుందని ఇందుకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తుందన్నారు. తొలుత ప్రభుత్వ విప్ రేగా వివిధ పార్టీలకు చెందిన 600 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరడంతో అందరికి గులాబి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సమావేశంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు ముత్యం బాబు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్,ఆర్.రామిరెడ్డి, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, యూసప్ షరీఫ్, ఎడ్ల శ్రీను, తుంగల చంద్రకళ, మాధవి, సుహాసిని, సుప్రియ, జోస్న తదితరులు పాల్గొన్నారు.

# బాపునగర్ గ్రామ మాజీ కారోబార్ మృతి

చెన్నారావుపేట, జనవరి 29, ప్రభాతవార్త

అనారోగ్యంతో మాజీ కారోబార్ మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని బాపునగర్ గ్రామంలో ఆదివారం నెలకొంది. గ్రామానికి చెందిన అజ్మీర హుామ్లా(57) అనే వ్యక్తి గ్రామంలో సుమారు 20 సంవత్సరాలకు పైగా కారోబార్‌గా పనిచేశాడని స్థానికులు పేర్కొన్నారు. కాగా హుామ్లా కొద్ది రోజుల క్రితం అనారోగ్యానికి గురయ్యాడన్నారు. దీంతో ఆరోగ్యం విషమించి మృతిచెందాడన్నారు. మృతుడి భార్య, కుమారులు గతంలోనే చనిపోవడంతో అతని మనువడు తాతకు తల కొరివి పెట్టి అంత్యక్రియలు పూర్తి చేశారు.

**నాయకుల పరామర్శ..**

కాగా విషయం తెలుసుకున్న ఎంపిపి బాదావత్ విజేందర్, మాజీ ఎంపిపి జక్క అశోక్, మండల నాయకులు భూక్య లింగం నాయక్, గ్రామ సర్పంచ్ మంగమ్మ మేగ్య నాయక్, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు దప్పు వీరన్న తదితరులు



మాజీ కారోబార్ మృతిపట్ల విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# మోగిపురుగు నివారణకు చర్యలు తీసుకోవాలి



బచ్చన్నపేట, జనవరి29 ప్రభాతవార్త :

మోగిపురుగు నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతుసంఘం మండల నాయకులు కొత్తపల్లి బాలనర్సయ్య, బోయిన శ్రీనివాస్ అన్నారు. ఎన్నో ఇబ్బందులకు ఓరి ఈసారి పంటలు వేసుకున్న రైతులకు మోగిపురుగు తగలడంతో రైతులు నష్టపోతున్న పరిస్థితులు ఉన్నాయని, ఏ మందు పిచికారి చేస్తే ఈ మోగిపురుగు నివారణ జరుగుతుందో తెలియక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారన్నారు. వెంటనే వ్యవసాయాధికారులు పంట పొలాలను పరిశీలించి ఏమందులువాడాలో సలహాలు, సూచనలు ఇచ్చి రైతులను ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలని వారు వ్యవసాయాధికారులకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం చిన్నరామన్‌చర్ల నరగామంలో మోగిపురుగు సోకిన పంట పొలాలను పరిశీలించారు. వెంటనే అధికారులు స్పందించి రైతులను ఆదుకో వాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో బుర్రి సుధాకర్, రామగల అశోక్, రైతుమల్ల సిద్దులు, కంత్రి ఐలయ్య, గుడికందుల నాగరాజు, గుండా సిద్దులు, నిమ్మకరుణాకర్, అన్నబోయిన రాజు పాల్గొన్నారు.

# సదరం శిబిరాల షెడ్యూల్ విడుదల

త్రిపురారం, జనవరి 29 ప్రభాతవార్త

వికలాంగులు మీసేవా ద్వారా సదరం శిబిరాలకు హాజరయ్యే స్లాట్ బుకింగ్ షెడ్యూల్‌ను జిల్లా కలెక్టర్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ విడుదల చేసినట్లు ఎంపిడిఓ అలివేలుమంగమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నల్లగొండ జిల్లా ఆసుపత్రిలో సదరం కార్యాలయం వద్ద నిర్వహించే వైకల్య, వైద్య నిర్ధారణ పరీక్షలకు హాజరయ్యే వారు వచ్చే నెలలో ఈ క్రిందచూపబడిన తేదీల్లో వైద్య పరీక్షలకు హాజరుకావాలన్నారు. శారీరవైకల్యం ధృవపత్రం కొరకు ప్రతి మంగ, గురువారాలలో (2ఫిబ్రవరి7,9,14,16,21,23,28) తేదీల్లో, బుధి మాంద్యం, మానసిక రుగ్మత గల వారు మొదటి బుధవారం(1.2.2023), కంటి రుగ్మత 2వ బుధవారం(8.2.2023),వినికిడి లోపం గల వారు 3వ బుధవారం (15.02.2023) ఈ సౌకర్యాన్ని వినియోగించుకొని ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు మీసేవా స్లాట్‌బుకింగ్ రశీదులో

# ప్రమాద భీమా అమలు పట్ల హర్షం

త్రిపురారం, జనవరి 29 ప్రభాతవార్త

గ్రామపంచాయతీలో మల్టీపర్పస్ వర్కర్లుగా పనిచేస్తున్న అర్హులైన వారందరికి ప్రమాదభీమా వర్తింపచేసేందుకు జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్‌రెడ్డి సర్క్యులర్ జారీ చేయడం పట్ల జిల్లా గ్రామపంచాయతీ ఎంప్లాయీస్, వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పోలే సాంబయ్య హర్షం వ్యక్తం చేశారు. శనివారం స్థానికంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ లక్ష్మీనారాయణతో కలిసి ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్లకు ప్రమాదభీమా వర్తింపచేసేందుకు గ్రామపంచాయతీలు తీర్మానాలు చేసి పంచాయతీల్లోని ఏ నిధుల నుండైనా భీమా ప్రీమియం వచ్చేనెల 15లోగా చెల్లించడంతో పాటు వాటిని ప్రీమియం ప్రతి ఏడాది క్రమం తప్పకుండా రెన్యూవల్ చేయాలన్నారు. వారి వెంట

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం

దుగ్గొండి, జనవరి 29, ప్రభాతవార్త

ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి చదువులమ్మ చెట్ల క్రింద కలుసుకున్న వేళ మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో 1988-89 పదో తరగతి బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. ముందుగా చదువు చెప్పిన ఉపాధ్యాయులకు శాలువాలతో మెమొంటోలతో ఘనంగా సన్మానం చేశారు. 75మంది పూర్వ విద్యార్థులు ముందుగా ఒకరినొకరు పలకరించుకొని అలింగనం చేసుకున్నారు. చదువులు నేర్చుకున్న తరగతి గదులను తిరిగి ఒక్కసారి గతంలో జరిగిన వాటిని నెమరు వేసుకున్నారు. 33 సంవత్సరాల తర్వాత కలుసుకున్నందుకు ఎంతో సంతోషంగా, ఆప్యాయంగా పలకరించుకున్నారు. గతంలో జరిగిన వాటిని ఒక్కసారి నెమరు వేసుకున్నారు. 75మంది విద్యార్థులు వివిధ స్థాయిల్లో స్థిరపడ్డారు. ప్రతి సంవత్సరం పూర్వ విద్యార్థుల సమ్మేళనం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు



నర్సింహారెడ్డి, లక్ష్మీనారాయణ, వెంకటరాజ్యం, విద్యార్థులు సింగతి రాజన్న, నల్ల రవి, అనంతరెడ్డి, మోడెం మల్లేషం, చారి, సుధాకర్, కందికొండ కృష్ణమూర్తి, బాసాని సుధాకర్, వసంతరావు, పాలకుర్తి రామన్న లక్ష్మణ్, కోటగిరి రవి, గుండ్లపల్లి బిక్షపతి, కడివెండి సుదర్శనచారి, ఎండి.సలీమ్, పొన్నోజు వెంకటేశ్వర్లు, మేక భాస్కర్, కుమ్మరికుంట సాంబయ్య, రమ, నీరజ, యమున, కళ్యాని, నగేష్, వీరారెడ్డి, అనంతరెడ్డి, వెంకటలక్ష్మి, నాగేశ్వర్‌రావు, శ్యామ్‌సుందర్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# జోనల్ స్థాయి కబడ్డీ క్రీడాకారులు ఎంపిక



చెన్నారావుపేట, జనవరి 29, ప్రభాతవార్త

మండల కేంద్రం చెన్నారావుపేటలో జోనల్‌స్థాయి కబడ్డీ క్రీడాకారుల ఎంపిక ఆదివారం చేపట్టారు. చెన్నారావుపేట ఖానాపురం నెక్కొండ మండలాల కబడ్డీ క్రీడాకారుల ఎంపిక స్థానిక జాగృతి విద్యానికేతన్ పాఠశాలలో జోనల్ అసోసియేషన్ అధ్యక్షుడు కంది కృష్ణచైతన్య రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు మీసిన అరవింద్ క్రీడాకారులకు తగు సలహాలు సూచనలు అందించారు. అనంతరం కబడ్డీ జోనల్ టీమ్‌ను ఎంపిక చేసినట్లు వారు ప్రకటించారు. ఎంపికైన వారిలో యువరాజు, ప్రకాష్, అజయ్, రాబర్ట్స్, ప్రవీణ్‌కుమార్, విష్ణువర్ధన్, శివప్రసాద్, గణేష్, వంశీ, శివలు ఉన్నారు. ఈ ఎంపిక కార్యక్రమాన్ని జడ్పికోఆప్షన్ సభ్యులు ఎండి.రఫీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం సోనల్ అధ్యక్షుడు కృష్ణ చైతన్య మాట్లాడుతూ ఎంపికైన విద్యార్థులంగా జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ చాటుకోవాలని అలాంటి క్రీడాకారులకు తనవంతు సహాయం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు కందుల స్వామి ఖానాపురం మండల కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి గాదెపాక బాబు, నాయకులు, కంది రవిచైతన్య, ననుమాస సాయి, అశోకరెడ్డి, జంగిలి కిరణ్, రాజు, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్య అవకాశాలపై అవగాహన కలిగియుండాలి

మిర్యాలగూడ క్రైం, జనవరి 29 ప్రభాతవార్త

భవిష్యత్ తరాలకు విద్య అవకాశాలపై అవగాహన కలిగి ఉంచాల్సిన అవసరం ఎందైనా ఉందని వ్యాలీ ఓకే కళాశాల మేనేజింగ్ డైరెక్టర్లు జగన్మోహన్‌రావు, నేతి వంశీధర్‌లు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని విఫ్ణ ఈశ్వర ఎస్టేట్‌లో ఏర్పాటు చేసిన సేమినార్‌లో వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో పోటీ ప్రపంచంలో విద్యార్థులకు ఉన్నత విద్య అందించాలంటే తల్లిదండ్రులకు సంపూర్ణమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. జేఈఈ, నీట్, ఐఐటి, శాట్ సీటు దకి్కంచుకునే స్థాయిలో విద్యార్థులను తీర్చిదిద్దాలని, భావితరాలకు ఆదర్శంగా నిలపాలన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ వైస్ ప్రిన్సిపాల్ వినోద్, పిసికె ప్రసాద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి: మరొకరికి గాయాలు

మిర్యాలగూడ క్రైం, జనవరి 29 ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. గుంటూరు జిల్లాకు చెందిన నూర్‌భాషాకమలహాసన్ అతని భార్యతో అమెరికా నుండి స్వదేశానికి వస్తూ హైద్రాబాద్ నుండి గుంటూరుకు కారులో వెళ్తుండగా నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామ శివారులో ట్రాఫిక్ పోల్‌ను ఢీకొని కారు బోల్తా పడడంతో కమలహాసన్(36) అక్కడికక్కడే మృతి చెందగా అతని భార్య కు గాయాలయ్యాయి. మృతుని తండ్రి నూర్‌పాషానిమియా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ నర్సింహులు తెలిపారు.

# పరకాల వార్త

## కోతలులేని కరెంటును సరఫరా చేయాలి

### - బిజెపి పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి

పరకాల, జనవరి 29, (ప్రభాతవార్త)



రైతులకు కోతలు లేకుండా కరెంటు సరఫరా చేయాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి డిమాండ్ చేశారు. పట్టణం, మండలంలో పలు గ్రామాల్లో యాసంగి పంటలు సాగు చేస్తున్న తరుణంలో పంటలకు నీరందించడానికి కోతలు లేని కరెంటును అందించాలన్నారు. విద్యుత్ మోటార్ బావుల ద్వారానే యాసంగి పంటలకు రైతులు నీరందిస్తున్నారని, ప్రస్తుతం సమయ పాలన లేకుండా కరెంట్‌ను ఇస్తున్నారని ఆరోపించారు. విద్యుత్ శాఖాధికారులు సమయపాలన పాటించకుండా రైతుల పంటలకు విద్యుత్ సరఫరా కొనసాగిస్తున్నారన్నారు. రైతులకు 24గంటలు కరెంట్ ఇస్తున్నామని ప్రకటిస్తున్నా ఆరుగంటలైనా విద్యుత్ సరఫరా చేయడం లేదన్నారు.

## అనాథల అరిగోస దీక్షను విజయవంతం చేయాలి

### ఎమ్మార్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్

పరకాల జనవరి 29, (ప్రభాతవార్త)



'అనాథల అరిగోస' దీక్షను విజయవంతం చేయాలని ఎమ్మార్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ ఒక ప్రకటనలో కోరారు. అనాథలకు సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు, మంత్రివర్గం ఉపసంఘం చేసిన ప్రతిపాదనలు గుర్తు చేసేందుకు 30న ఇందిరాపార్క్ వద్ద అనాథల అరిగోస పేరుతో దీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ అనాథలకు ఎన్నో హామీలు ఇచ్చి నేటికి ఏడు సంవత్సరాల ఏడు నెలలు అయ్యిందని ఇప్పటికీ అవి నెరవేర్చకుండా మోసం చేశారని విమర్శించారు. ప్రతిపక్షాలు, ప్రజా సంఘాలు మద్దతిస్తే అనాథల సమస్యలు పరిష్కారమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. యాదగిరిగుట్టలో అనాథలకు రెసిడెన్షియల్ స్కూల్ కట్టిస్తాననీ నమ్మబలికిన కేసీఆర్ రాష్ట్రంలో ఎక్కడా కట్టలేదని తెలిపారు. కరోనా సమయంలో ఎంతో మంది పిల్లలు అనాథలయ్యారనీ, రెండేండ్లలో అనాథల సంఖ్య పెరిగిందన్నారు. వారి గురించి అధ్యాయనం చేసి మరిచిపోవడం సీఎంకే చెల్లిందని ఎద్దేవా చేశారు. అనాథలకు గురుకులాలు ఏర్పాటు చేసి బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని కోరారు. అనాథలకు కేజీ టూ పీజీ ఉచిత విద్యనందించాలనీ, ఐదు శాతం రిజర్వేషన్లు కేటాయించాలని, అనాథాశ్రయాలకు ప్రోత్సహకాలు అందించాలని డిమాండ్ చేశారు. అనాథల కోసం మందకృష్ణ మాదిగ తలపెట్టిన పోరాటానికి ఆయా రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, ఎన్జీవోలు మద్దతు ప్రకటించాయని తెలిపారు.

## నేడు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణి

పరకాల, జనవరి 29, (ప్రభాతవార్త)



పరకాల, ఆత్మకూరు, దామెర నడికూడ మండలం లోని లబ్ధిదారులకు వచ్చిన కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్, చెక్కుల పంపిణి కార్యక్రమం ఉంటుందని బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు డాక్టర్ మడికొండ శ్రీను తెలిపారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చేతుల మీదుగా ఈ పంపిణి కార్యక్రమం ఉదయం 7గంటలకు ఉంటుందని తెలిపారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, అదికారులు, ఆయా గ్రామాల లబ్ధిదారులు హాజరుకావాలని కోరారు.

## స్వర్గలోకాన్ని తలపిస్తున్న పరకాల వైకుంఠ దామం

పరకాల- (ప్రభాతవార్త)



ప్రతి మనిషి ఆకరి ప్రయాణం ప్రశాంతంగా ముగిసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వైకుంఠ దామాలను నిర్మిస్తోంది. ఇందులో అన్ని రకాల సదుపాయాలను కల్పిస్తూ స్వర్గపురిగా మారుస్తోంది. పరకాల పట్టణంలో వైకుంఠ దామాన్ని కోటి రూపాయలతో నిర్మింస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో సుందరంగా తీర్చిదిద్దడంతో ఇతర పట్టణాలకు మోడల్‌గా నిలుస్తోంది. ఇప్పటి వరకు 90 శాతం వరకు పూర్తియిన వైకుంఠదామం మరో నెలలో అందుబాటులోకి రానుంది. ప్రభుత్వ ఆలోచనలో భాగంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరకాలలో అధునాతనమైన శవాలను కాల్చివేసే వైకుంఠదామాన్ని నిర్మించాలని ప్రబుత్వం నుండి కోటి రూపాయలు మంజూరు చేయించారు. వైకుంఠదామం వరకు వెళ్లేందుకు రోడ్డు, లైటింగ్ సిస్టమ్, వైకుంఠదామంలోకి అడుగుపెడుతుంటేనే సర్గలోకాన్ని చూసినంత అనుభూతి కలుగుతుంది. వైకుంఠదామం మరో నెలలో అందుబాటులోకి రానుంది. ప్రభుత్వ ఆలోచనలో భాగంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరకాలలో అధునాతనమైన శవాలను కాల్చివేసే వైకుంఠదామాన్ని నిర్మించాలని ప్రబుత్వం నుండి కోటి రూపాయలు మంజూరు చేయించారు. వైకుంఠదామం వరకు వెళ్లేందుకు రోడ్డు, లైటింగ్ సిస్టం, వైకుంఠదామంలోకి అడుగు పెడుతుంటేనే స్వర్గలోకాన్ని చూసినంత అనుభూతి కలుగు తుంది. వైకుంఠ దామం గేటు వద్ద నుండి శవాలను కాల్చి వేసే వేదిక వరకు సీసీ రోడ్డు, స్మశానవాటికలోకి లోపల భాగాం చుట్టు వాకింగ్ చేసేలా నిర్మాణం పక్కనే అందమైన పూల మొక్కలు, వచ్చిని చెట్లు ఏర్పాటు చేయనున్నారు. శవాలు కాల్చే సమయంలో బంధువులు, మిత్రులు చూసేందుకు ఎదురుగా క్రికెట్ స్టేడియం టైపులో స్టెప్ బై స్టెప్పు మెట్ల ఏర్పాట్లు, ఆకపోతే వవాల దింపుడుగల్లం వేదిక అదేవిధంగా కర్మకాండలు చేసేందుకు రెండు వేదికలు కాటేజీలను తలపించే విధంగా నిర్మించారు. వాటి పక్కనే అధునాతనమైన బాత్రూం టాయిలెట్లు వాటి పక్కనే అస్థికలను దాచేందుకు ప్రత్యేక గదులు అన్నిటికి తోడుగా అత్యంత ఆకర్షణీయంగా ఆధ్యాత్మికత ఉట్టిపడే విధంగా భారీ శివుడు విగ్రహం ఏర్పాటు చేయనున్నారు.





### రెండు నెలల్లోకి అందుబాటులోకి

### సోద అనిత రామకృష్ణ మున్సిపల్ చైర్మన్

వైకుంఠ దామాన్ని నెల రోజుల్లో అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నామని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఎంతో సహకరించారని మున్సిపాలిటి పాలకవర్గం స్థానిక కౌన్సిలర్ల సహకారంతో పనులు చురుకుగా జరిగాయని అన్నారు. ప్రభుత్వం నుండి మంజూరైన కోటి రూపాయలతో పరకాల ప్రాంతానికి మంచి వైకుంఠదామం ఉండాలని సహకరించిన ఎమ్మెల్యేకు పాలకవర్గం తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

## మన్‌కి బాత్ కార్యక్రమంలో బిజెపి నేతలు

పరకాల, జనవరి 29, (ప్రభాతవార్త)



భారతీయ జనతా పార్టీ పరకాల పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో బిజెపి నేతలు నరేంద్రమోదీ మన్‌కి బాత్ వీక్షించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోదీ, 2014లో పగ్గాలు చేపట్టి నుంచి అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ద్వారా మన దేశాన్ని అంతర్జాతీయ స్థాయిలో, పదవ స్థానం నుంచి ఐదవ స్థానానికి చేరుకున్నా మన్నారు. ఒక పక్క జాతీయ స్థాయిలో మన దేశం అభివృద్ధి చెందుతుంటే, మన రాష్ట్రం ప్రభుత్వం అవలంభిస్తున్న తీరు, దీనికి విరుద్ధంగా ఉందని అన్నారు. అభివృద్ధిని పూర్తిగా విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నారన్నారు. జాతీయ స్థాయిలో బిజెపి పార్టీ ఏ విధంగా దేశ ఔనత్యాన్ని పెంచుతున్నదో, అదేవిధంగా రాష్ట్రానికి కూడా బిజెపి బిజెపి పార్టీ ద్వారానే తగిన న్యాయం జరుగుతుందని తెలిపారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి జెండా ఎగరడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దేవు సాంబయ్య, జిల్లా అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, పట్టణ కిసాన్ మోర్చా అధ్యక్షులు ఆకుల రాంబాబు, శక్తి కేంద్రం ఇంచార్జి దంచనాల సత్యనారాయణ, జిల్లా నాయకులు దార్న నారాయణదాసు, బూత్ అధ్యక్షులు ముత్యాల దేవేందర్, దాసరి వెంకన్న, బీరం రాజిరెడ్డి, నాయకులు మెంతుల సురేష్, సంగీత నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్‌లోకి చేరికలు

### ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే చల్లా సమక్షంలో

### బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

పరకాల, జనవరి 29, (ప్రభాతవార్త)

బీఆర్ఎస్ పార్టీలో పని చేసే ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. పరకాల మండలం వెల్లంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన యువకులు, నాయకులు ప్రభుత్వ చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో హనుమకొండలోని ఆయన నివాసంలో బిఆర్ఎస్‌పార్టీలో చేరారు. వారిని గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్‌లోకి వచ్చిన వారికి పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని హామి ఇచ్చారు. సీఎం కేసిఆర్ నేతృత్వంలో యువతకు పెద్దపీట వేస్తామన్నారు. యువకులు ఉరిమే ఉత్సాహంతో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ముఖ్యమంత్రి కేసిఆర్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ప్రజా సంక్షేమమే ఎజెండాగా బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు యువకులు పాల్గొన్నారు.

## ప్రస్తుత మున్నూరు కమిటీని రద్దు చేసిన సభ్యులు

### -నూతన కమిటీ ఏర్పాటుకు సన్నాహాలు

బూర్గంపహాడ్, (ప్రభాతవార్త) :

మున్నూరుకాపు సంఘం స్టీరింగ్ కమిటీ వారి ఆధ్వర్యంలో గోనె దారుగా నివాసం నందు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత మండల కమిటీ కాలపరిమితి అయిపోయినందున పాత కమిటీని రద్దు చేసి కొత్త కమిటీ ఎన్నుకోవడం అత్యవసరం అని ఏకగ్రీవంగా తీర్మానించారు. ప్రస్తుతం ఉన్న కమిటీని రద్దు చేశారు. పాత కమిటీ అధ్యక్షులు, పెద్ద మనుషులు ముసుగు కప్పుకున్న కొంతమంది ఒంటెద్దు పోకడలతో అందరిని కలుపుకుంటేనే కుల సంఘం అనేది మరిచి ఎవరినీ లెక్క చేయకుండా ఫిబ్రవరి 5న చేయబోతున్న వన భోజనాలు కార్యక్రమాన్ని బహిష్కరించారని, మండల కమిటీ సభ్యులు, కుల సభ్యులు ఎవరూ హాజరుకావటం లేదు అని మండల మున్నూరుకాపు కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు తోడేటి సత్యనారాయణకి వినతిపత్రం ఇచ్చారు. అంతేకాకుండా రాష్ట్ర నాయకత్వానికి కూడా ఈ సమావేశ ముఖ్య తీర్మానాలను పంపించారు. బూర్గంపహాడ్ మండల మున్నూరుకాపు కుల బంధువులకు, జిల్లా మున్నూరుకాపు నాయకులకు, పత్రికా ముఖంగా తెలియపరుస్తున్నామన్నారు.

# పార్టీలోకి ఆహ్వానిస్తున్న చీఫ్ విప్

**53వ డివిజన్లలో విస్తృత స్థాయి పర్యటన చేసిన రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్**

**-మూడు కోట్ల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు**

**-కాంగ్రెస్, బిజెపిల నుండి భారీ చేరికలు**



ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:

50లక్షలతో నిర్మించిన వాయు పుత్ర కాలనీ రోడ్డు, డ్రైనేజీ పనులను అంజనేయ స్వామి దేవాలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి కాలనీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 34లక్షలతో శంకుస్థాపన చేశారు. సాయి గణపతి కాలనీ కమిటీ ఆధ్వర్యంలో ఐదు లక్షల నిధులతో కమ్యూనిటీ హాల్‌పై అంతస్తు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. 45 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన విజయనగర్ కాలనీ రోడ్డును చీఫ్‌విప్ కాలనీ వాసులతో కలిసి ప్రారంభించి అనంతరం మరో ఐదు లక్షల నిధులతో నూతన రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అక్బర్-ఇ- మసీద్ యొక్క నూతన కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు 15లక్షల రూపాయల నిధులతో శంకుస్థాపన చేశారు. మాధవనగర్ టెంపుల్లో పూజ కార్యక్రమాల్లో పాల్గొని అనంతరం ఆయన కళ్యాణ మండపం నిర్మాణ పనులను పరిశీలించారు. ఆదర్శ కాలనీ కమిటీ హాల్ నిర్మాణ పనులకు ఐదు లక్షల నిధులతో కాలనీ కమిటీ సభ్యులతో కలిసి శంకుస్థాపన చేశారు. 30లక్షల రూపాయల నిధులతో బోరింగ్ ఆఫీస్ జంక్షన్ నుండి గోపాలపూర్ రోడ్డు వరకు మురికి కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. 41 లక్షల నిధులతో విజయ గణపతి కాలనీ, టీబీ హాస్పిటల్ వెనుకాల డ్రైనేజీ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. టీబీ హాస్పిటల్ వెనుకాల 48 లక్షలతో నిర్మించిన నూతన సీసీ రోడ్డు పనులను చీఫ్ విప్ డివిజన్ ముఖ్య నాయకులు కాలనీ వాసులతో కలిసి ప్రారంభించారు. అనంతరం కేయూ అనంతరం కేయూ క్రాస్ రోడ్డులోని భారతి విద్యాభవన్ దగ్గర ఏర్పాటు చేసిన డివిజన్ పబ్లిక్ మీటింగ్‌లో చీఫ్‌విప్ పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. 53వ డివిజన్ అభివృద్ధి కోసం మూడు కోట్ల రూపాయల నిధులతో బృహత్తరమైన ప్రణాళికను రూపొందించిన ఆదర్శన డివిజన్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని ఆయన అన్నారు. మీ సైవకై మీరు కడుపులో పెట్టుకొని గెలిపించుకున్న యువ కార్పొరేటర్ సోదా కిరణన డివిజన్ అభివృద్ధికై నిరంతరం కృషి చేస్తున్నారు. ఎన్నికల కోసమే ఓట్ల కోసమే పని చేసే వ్యక్తిని కాదని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఓట్ల కోసం ఎన్నడూ కన పడని మోకాలు సోషల్ మీడి యాలో అబద్ధాన్ని నిజం చేయా లనో.. నిజాన్ని అబద్ధం చేసేందుకు కుట్రలు చేస్తూ ఇష్టం వచ్చినట్లు సోషల్‌మీడియాలో మాట్లా డుతున్నారన్నారు. గసం టోళ్ళ గట్లనే ఉండాలే.. మేము మాత్రం ఎల్లప్పుడూ ప్రజల మధ్యనే ఉంటామని బిజెపి నాయయకులను హెచ్చరించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలకు అందుబాటులో ఉండేందుకు, వారి పలు సమస్యలను పరిష్కరించేందుకు పలు కార్యక్రమాలను రూపొందిం చుకొని చేరువవుతున్నామన్నారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని ఒక్క రోజుల్లోనే దాదాపు మూడు కోట్ల రూపాయల నిధులతో శంకుస్థాపన చేయడం సంతోషా దయాకమని రాభోయే రోజుల్లో డివిజన్‌కు మరిన్ని నిధులను తీసుకొని చాలా గొప్ప తీర్చిదిద్దుతామని ఆయన అన్నారు.

**వయోవృద్ధులను సన్మానించిన చీఫ్‌విప్....**

ఈ కార్యక్రమంలో రైతు రుణవిమోచన కమీషన్ చైర్మన్ నాగుర్ల వెంకన్న, సభాధ్యులు స్థానిక కార్పొరేటర్ సోదా కిరాన్, డివిజన్ అధ్యక్షులు మూర్తుజ, పార్టీ ప్రధాన కార్యదర్శి పెద్దపల్లి విజయ్‌కుమార్, ఎండి. ఖాసీం, అలువాల ఎల్లేష్, కాకతీయ యూనివర్సిటి ఆచార్యులు సంగాని మల్లేశ్వర్, మైనార్టీ నాయకులు డివిజన్ ముఖ్య నాయకులు ఆయా కాలనీల కమిటీ బాధ్యులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి



గార్ల, జనవరి29 ప్రభాతవార్త:

మండల పరిధి బుదా ్రరం గ్రామసమీపంలో పేకాట ఆడుతున్న స్థావరంపై పోలీసులు దాడిచేసిన సంఘటన ఆదివారం జరిగింది. ఎస్సై బాణోత్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం బుద్దారం గ్రామశివారులో పేకాట ఆడుతున్నట్లు అందిన నమ్మదగిన సమాచారం మేరకు పోలీసిసిబ్బందితో దాడిచేసి పేకాటరాయుళ్ళను అదుపులోకి తీసుకొని వారివద్ద నుండి 5600 నగదు, 3సెల్‌ఫోన్లను స్వాదీనం చేసుకున్నట్లు ఆయన పెర్కోన్నారు. పేకాట ఆడుతున్న అదేగ్రామానికి చెందిన వసంతరావు, నగేష్, రమేష్, సురేష్, పాండుకుమార్,లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈకార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ బాలకృష్ణ, శ్రీనివాస్, రైటర్ శ్రీను, వి.రాము, తదితరులున్నారు.

## విద్య అవకాశాలపై అవగాహన కలిగియుండాలి





మిర్యాలగూడ క్రైం, జనవరి 29 ప్రభాతవార్త

భవిష్యత్ తరాలకు విద్య అవకాశాలపై అవగాహన కలి ్పంచాలి ్న అవసరం ఎందైనా ఉందని వ్యాలీ ఒకే కళాశాల మేనేజింగ్ డైరెక్ టర్లు జగన్మోహన్‌రావు, నేతి వంశీధర్‌లు పేరొ ్కన్నారు. అదివారం పట ్టణంలోని విఘ్ ్నశ ్వర ఎస్ ్టేట్‌లో ఏరా ్పటు చేసిన సెమినార్‌లో వారు మాట్ల్లాడుతూ రానున్న రోజుల్లో ్ల పోటీ ప్రపంచంలో విద్యార్థులకు ఉన్నత విద్య అందించాలంటే తల్లిదండ్రులకు సంపూర్ ్ణమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. జేఈఈ, నీట్, ఐఐటి, శాట్ సీటు దకి ్కించుకొని స్థాయిలో విద్యార్థ ్లను తీరి ్చదిద్దా లని, భావితరాలకు ఆదర్శంగా నిలపాలన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ వైస్ ప్రిన్ ్సపాల్ వినోద్, పిసికె ప్రసాద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి: మరొకరికి గాయాలు

మిర్యాలగూడ క్రైం, జనవరి 29 ప్రభాతవార్త



రోడ్ ్డ ప్రమాదంలో వ్యక్తి ్త మృతి చెందిన సంఘటన అదివారం తెల ్లవారుజామున చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. గుంటూరు జిల్లా ్లకు చెందిన నూర్‌భాషాకమలహాసన్ అతని భార్యతో అమెరికా నుండి స ్వదేశానికి వస్తూ ్త హైదరాబాద్ నుండి గుంటూరుకు కారులో వెళ ్తుండగా నల ్లగొండ జిల్లా ్ల మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామ శివారులో ట్రాఫిక్ పోల్‌ను ఢీకొని కారు బోల్తా ్త పడడంతో కమలహాసన్(36) అక ్కడికక ్కడే మృతి చెందగా అతని భార ్యకు గాయాలయ్యాయి. మృతుని తండ్రి నూర్‌పాషాజానిమియా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాపు ్త చేస్తు ్తన్నట్లు ్ల రూరల్




## జియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా బృందంతో పర్యటన



ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 29 ప్రభాతవార్త :

జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా బృందంతో పర్యటించిన కేయూ జియాలజి విభాగాధిపతి ఆచార్య ఆర్.మల్లికార్జున్‌రెడ్డి ఆదివారం పదిదేశాలకు చెందిన సర్వే శాస్త్రవేత్తలతో రామప్ప, వేయిస్తంభాల గుడిని సందర్శించారు. దేవాలయాల నిర్మాణం, లైఫ్, వందల సంవత్సరాల వరకు ప్రకృతి విపత్తులు సంభవించినా నిలబడటానికి ఆనాటి శాస్త్రవేత్తలు వాడిన టెక్నాలజీ, నిర్మాణ సామాగ్రి వివరించారు. ఈ కట్టడాలను పోలిన మరిన్ని కట్టడాలు వివరించారు. భూకంప తీవ్రతలను ఏవిధంగా తట్టుకుని ఉన్నాయి. 800సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ కట్టడాల జియోటెక్నాలజీ అంశాలు, సాండ్‌బాక్స్ టెక్నాలజీ మొదలగు వాటిని ఇంతాక్ కన్వీనర్ ఆచార్య పాండురంగారావుతో కలిసి వివరించారు. ఈ బృందంలో ఇరాన్, ఇథియోపియా, సుడాన్, దక్షిణ సుడాన్, ఉగాండా, కమారోన్, కజిఖిస్తాన్, బంగ్లాదేశ్ మొదలగు దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. నీటిలో తేలియాడే ఇటుకలు, శిల్పకళ, నిర్మాణాలు తెలుసుకుని ఆశ్చర్యం వ్యక్తంచేశారు. ఈ ప్రాంత ఖనిజాల ఇనుము, దోలమైట్, గ్రానైట్ గురించి తెలుసుకున్నారు. ఈ బృందానికి ఆచార్య పాండురంగారావు రచించిన పుస్తకాలను బహుకరించారు. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా జియాలజిస్టులు శ్రీ అమృతే, మల్లేశం పర్యవేక్షణలో పర్యటన కొనసాగింది.

## న్యాక్ ప్రశ్నావళిలో విద్యార్థులు భాగస్వాములు కావాలి

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 29 ప్రభాతవార్త :

డా.బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం న్యాక్ గుర్తింపు సాధించడంలో విద్యార్థులు భాగస్వాములు కావాలని యూనివర్శిటీ రీజినల్ సెంటర్ వరంగల్ కోఆర్డినేటర్ డా.ఎ.రాజు కోరారు. విద్యార్థులకు న్యాక్ నుంచి ఇ-మెయిల్ వస్తుందని ఆ ఇ-మోయిల్స్‌కు తక్షణం స్పందించాలని సూచించారు. అందులో 20ప్రశ్నలతో కూడిన ఇ-మెయిల్ వస్తుందని, విద్యార్థులు కనీసం రెండు రోజులకోసారి ఇమెయిల్స్ చూసుకోవాలని కోరారు. సులువైన ఇంగ్లీషులో 20ప్రశ్నలు ఉంటాయని, ఆయా ప్రశ్నలకు కింద ఉన్న సమాధానాల్లో ఒకదానిపైన క్లిక్‌చేశాక సబ్మిట్ పై క్లిక్ చేయాలని సూచించారు. విద్యార్థులకు ఎటువంటి అనుమానాలు ఉన్నా అభ్యాసక సహాయ కేంద్రంలో సంప్రదించాలని కోరారు. న్యాక్ నుంచి విడతల వారిగా విద్యార్థులు ఇ-మెయిల్ వస్తాయని, క్రమం తప్పకుండా ఇ-మెయిల్స్ చూస్తుండాలని తెలిపారు.

## సదరం శిబిరాల షెడ్యూల్ విడుదల

త్రిపురాం, జనవరి 29 ప్రభాతవార్త

వికలాంగులు మీసేవా దా ్వరా సదరం శిబిరాలకు హాజరయ్యే స్లాట్ బుకింగ్ షెడ్యూల్‌ను జిలా ్ల కలెక్ టర్, జిల్లా ్ల గ్రామీణాభివృద్ ్ధి సంస్థ విడుదల చేసినట్లు ్ల ఎంపిడిఓ అలివేలుమంగమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా ్లడుతూ నల్ ్లగొండ జిల్లా ఆసుపత్రిలో సదరం కార్యాలయం వద ్ద నిర ్వహించే వైకల్య, వైద్య నిర్ ్ధారణ పరీక్షలకు హాజరయ్యే వారు వచ్ ్చే నెలలో ఈ క్రిందచూబడిన తేదీలో్ల వైద్య పరీక్షలకు హాజరుకావాలన్నారు. శారీరవైకల్యం ధృవపత్రం కొరకు ప్రతి మంగ, గురువారాలో ్ల(2ఫిబ్రవరి7,9,14,16,21,23,28) తేదీలో్ల, బుధి ్ధమాంధ్యం, మానసిక రుగ్మత గల వారు మొదటి బుధవారం(1.2.2023), కంటి రుగ్మత 2వ బుధవారం(8.2.2023),వినికిడి లోపం గల వారు 3వ బుధవారం (15.02.2023) ఈ సౌకర్యాన్ని వినియోగించుకొని ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు మీసేవా స్లా ్లట్‌బుకింగ్ రశీదులో పేరొ ్కన తేదీలో్ల సదరు క్యాంపు హాజరుకావాలన్నారు.




# ప్రభుత్వ భూములను కాపాడాలి

**నర్సంపేట, జనవరి 29, ప్రభాతవార్త**

ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతుంటే అధికారులు చూసి చూడనట్లు వ్యవమరించడం సరైంది కాదని వెంటనే వాటిని కాపాడాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ అన్నారు. ఆదివారం భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ నర్సంపేట మండల సమితి కార్యాలయంలో జరిగిన సమావేశంలో పంజాల రమేష్ మాట్లాడుతూ ఆరష్ట్ర వ్యాప్తంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో భూ పోరాటాలను నిర్వహిస్తున్నామని ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతుంటే అధికార యంత్రాంగం పట్టించుకోకుండా కబ్జాదారులకు వత్తాసు పలుకుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారులకు



సహకరిస్తున్నారని ప్రబుత్వ భూములను కమ్యూనిస్టు పార్గీ ఉర్తించి పేద ప్రజలను సమీక్షించి గుడిసెలు వేసుకొని నివసిస్తుంటే పేద ప్రజలపైన అధికారులు పోలీసులు పేద ప్రజలపై అక్రమ కేసులు బనాయించి భయబ్రాంతులకు గురి చేయడానికి ప్రయత్నాలు కొనసాగిస్తా ఉన్నారని నర్సంపేట పట్టణంలోని అసేంట్ ల్యాండ్స్ మొత్తం అమ్మకానికి పెట్టి రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేసి పెద్ద పెద్ద బిల్డింగులు కడతా ఉంటే అధికారులు చూసి చూడనట్టు వ్యవమరిస్తున్నారని ప్రభుత్వ భూములు ఎవరైనా ఆక్రమించి వ్యాపారం చేయాలని చేస్తూ అట్టి భూములు సిపిఐ పార్టీ పేద ప్రజలతో పోరాటాలు కొనసాగిస్తారని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అక్కపెల్లి రమేష్, సిపిఐ నర్సంపేట మండల కార్యదర్శి గడ్డం యాకయ్య, సిపిఐ జిల్లా సమితి సభ్యులు మియాపురం గోవర్ధన్, సిపిఐ జిల్లా నాయకులు ఇల్లందుల సాంబయ్య, పాలక కవిత, ఐత యాకుబ్, గడ్డం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వదూవరులను ఆశీర్వదించిన దొంతి

**నెక్కొండ, జనవరి 29, ప్రభాతవార్త**

నెక్కొండ మండల కేంద్రంలోని బైరు లక్ష్మి రాజాలు దంపతుల కుమారుడు సురేష్ స్రవంతి వివాహ వేడుకలను మాజీ ఎమ్మెల్యే, ఎఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి పాల్గొని వదూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుకల్లో టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, సర్పంచ్ సొంటిరెడ్డి యమున రంజిత్‌రెడ్డి, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రగు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్మారెడ్డి, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రాజీనామపై ఉన్న శ్రద్ద ఫీల్డ్ అసిస్టెంట్ అవినీతిపై లేదు

**నెక్కొండ, జనవరి 29, ప్రభాతవార్త**

నా రాజీనామా పై ఉన్న శ్రద్ద గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ అవినీతి, అపరిస్కృత సమస్యలపై లేక పోవడం శోచనీయమని నెక్కొ ండ ఒకటవ వార్డు సభ్యురాలు ఈదు నూరి మాలతి ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం తన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లా డుతూ నా రాజీనామా ఆమోదాన్ని స్వాగతిస్తున్నానని నా రాజీనామాకు కారణం నెక్కొండ ఫీల్డ్ అసిస్టెంట్ అవినీతి నెక్కొండ గ్రామంలోని అపరిస్కృత సమస్యల పరిష్కారం నెక్కొండ ఒకటవ వార్డు సభ్యురాలు ఈదునూరి మాలతి అధికారులను ప్రజాప్రతినిధులను ప్రశిస్తున్నారని ఆమె అన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ వ్యవస్థ రద్దు అయినప్పటికి అతనిని నియమించుకొని విధులు నిర్వర్తిం చడం ఎంత వరకు సమంజసమని



ప్రజలు ప్రజాతంత్రవాదులు వివిధ రాజకీయ పార్టీ శ్రేణులు ఆలో చించాలని ఆమె కోరారు. నా రాజీనామాను ఆమోదించి స్థానిక ఎంపిడివో చర్యను స్వాగతిస్తూ నేడు వరంగల్ జిల్లా కలెక్టర్‌కు తెలియజేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు. వెంటనే ఫీల్ట్ అసిస్టెంట్ తొలగించి క్రిమినల్ చర్యలు చేపట్టి ఉపాధి నిధులు వివిధ రూపాల్లో కాజేసిన వాటిని రివకరి చేయాలని డిమాండ్ చేశారు.

# జాతీయ రహదారితో సమానంగా మండల కేంద్రం రోడ్డు

**ఎమ్మెల్యే పెద్ది చొరవతో మండల కేంద్రానికి రహదారి శోభ**

**రాజకీయాలకు అతీతంగా హర్షం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు**

**నల్లబెల్లి, జనవరి 29, ప్రభాతవార్త**

నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా గ్రా మాలలోని అంతర్గత సీసీ రోడ్లతో పాటు నల్లబెల్లి మండ ంలంలోని శనిగరం జాతీయ రహ దారి నుండి మండల కేంద్రం మీదుగా దుగ్గొండి మండలం గిర్నిబావి వరకు రోడ్డు విస్తరణ పనుల కోసం కోట్ల రూపాయల నిధులను రాష్ట్ర ప్రభు త్వం నుండి మంజూరి చేయిం చారు. ఈ నేప థ్యంలో నల్లబెల్లి మండల కేంద్రానికి వచ్చే ప్రధాన రహదారి నిర్మాణ కార్యక్రమం చేపట్టే క్రమంలో మండల కేంద్రానికి వచ్చే ప్రధాన రహదారి జాతీయ రహదారితో సమానంగా ఉండటంతో పాటు ఈ రహదారి ఏర్పాటుతో నల్లబెల్లి మండల కేంద్రం కొత్త శోభను సంతరి ంచుకుంది. గత మూడు నెలల నుండి సుమారు 15 కోట్ల నిధులతో మండలంఒలని శనిగరం జాతీయ రహదారి మూల మలుపు నుండి నల్లబెల్లి మండలం మీదుగా దుగ్గొ ండి మండలం గిర్నిబావి వరకు రోడ్డు విస్తరణ పనులు జరుగు తున్నా విషయం విధితమే ఇందు లో భాగంగా మండల కేంద్రంలోని వెడల్పాటి సీసీ రోడ్డు నిర్మాణం మండల కేంద్రంకు ఇటు చివర అటు చివర తారు రోడ్డుతో ఏర్పాటు చేసిన పనులు పలువురిని ఆశ్చర్య చకుతలను చేస్తున్నాయి. ఎన్నో ఏళ్లుగా రహదారిని ఎప్పుడు ఏర్పాటు చేస్తారని ఎదురు



చూస్తున్న మండల ప్రజలకు ఈ రహదారి నిర్మాణంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మరికొన్ని రోజుల్లో రోడ్డు పనులు పూర్తి కావాల్సి ఉంది. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై డివైడర్ల ఏర్పాటు సెంటర్ లైటింగ్ ఏర్పాటుతో మరింత శోభ సంతరించుకుంటు ందని మండల ప్రజలు పేర్కొం టున్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఈ రోడ్డు విస్తరణ పనులు చేపట్టడం పట్ల మండల ప్రజలు పార్టీలు, రాజకీయాలకు అతీతంగా హర్షం వ్యక్తం చేస్తున్నారు. పనులు విస్తరణ పనులు జరుగుతున్నా సమయంలో సంబందిత శాఖ డీఇ రమాదేవి, ఏఇ సందీప్ వర్క్ ఇన్‌స్పెక్టర్ రజాక్‌లు నాణ్యత ప్రమాణాలను పాటించి పనులు చేపట్టే విధంగా ఎప్పటికప్పుడు పనులు పర్యవేక్షిస్తున్నారు. ఏదైమై నప్పటికి నర్సంపేట ఎమె మ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చిరవతో మొ త్తానికి నల్లబెల్లి మండలం కేంద్ర ంతో పాటు గ్రామాలలలో రహద ారుల శోభ చెప్పకనే చెబు తున్నట్లు కనిపిస్తుందని పేర్కొన్నారు.

# విద్యుత్ కోతలతో ఎండుతున్న పంటలు

**ప్రభాతవార్త- చెన్నారావుపేట:**



వేసవి కాలం రాకముందే రైతులకు అప్పుడే కరెంటు కష్టాలు మొదలయ్యాయి. సమృద్ధిగా భూగర్భ జలాలు ఉన్నప్పటికి సాగునీరందక పంటలు ఎండిపోవడంతో రైతులు దిగాలు పడుతున్నారు. ఖరీఫ్‌పంట కాలం పూర్తికాగా రబి పనులు మొదలయ్యాయి. మండలంలో గత కొద్ది రోజుల నుండి ముమ్మరంగా రబి పంట పనులు సాగుతున్నాయి. వ్యాపార పంటలు అయిన పత్తి, తొలగించిన రైతులు మొక్కజొన్న సాగుకు శ్రీకారం చుట్టారు. మండలంలో మొక్కజొన్న సాగు గణనీయంగా ఉందని చెప్పవచ్చు. వీటితో పాటే ఎర్రబంగారం పంట భారీగానే సాగైంది. అలాగే యాసంగి పంటైన వరినాట్లు కొద్ది రోజుల నుండి ముమ్మరంగా కొనసాగుతున్నాయి. మండలంలో చెరువులు, కుంటలు, వాగుల వెంటనే కాక బావుల క్రింద వరి నాట్లు జోరుగానే సాగుతున్నాయి. ఎటు చూసిన పాడిపంటలతో పంట పొలాలు ఎంతో ఆహ్లాదంగా కనిపిస్తున్నాయి.

మొదలైన కరెంటు కష్టాలు.... ఆశించిన స్థాయి కంటే వర్షాలు ఎక్కువగా కురువడమే గాక ఎస్సారెస్పి కాల్వ ద్వారా గోదావరి జలాలు అందుబాటులోకి వచ్చి దీంతో మండలంలో భూగర్భ జలాలు గతంలో కంటే ఎంతో మెరుగయ్యాయి. కాగా దేవుడు వరమిచ్చిన పూజారి కరునించని చందంలాగా భూగర్భ జలాలు అందుబాటులో ఉన్న వాటిని పంటలకు మళ్లించేందుకు రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. గత పక్షం రోజుల నుండి ఎడా పెడ కావడంతో ఇప్పటి వరకు ఎంతో ఉత్సాహంగా ఉన్న రైతుల ఆశలపై కరెంటు కష్టాలు ఊడిపడ్డట్లయింది. గృహ అవసరాలకే కాకుండా వ్యవసాయ బావులకు త్రీఫేజ్ విద్యుత్ సరఫరా ఎప్పుడు వస్తుందో రాదో తెలియని పరిస్థితి నెలకొంది. వేసిన పంటలను కాపాడుకునేందుకు రైతన్నలు పగలు రాత్రి అనే తేడా లేకుండా బావుల వద్ద పడిగాపులు కాస్తున్నారు. వచ్చిన కరెంటు సైతం కొద్ది సేపు మాత్రమే ఉండటంతో రైతులు తీవ్ర అసహనానికి లోనవుతున్నారు.

**మండి పడుతున్న రైతులు..**

కాగా వేసవి రాకముందే కరెంటు కోతలతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ భావులకు నిరంతరం విద్యుత్ సరఫరా అందిస్తామని చెప్పిన ప్రబుత్వం ఇలా కోతలు విధించడాన్ని తప్పు పడుతున్నారు. పంట భూములను నమ్ముకొని జీవనం సాగించే రైతులకు ఇలా కరెంటు సమస్యలు ఎదరవడం మంచిది కాదంటున్నారు. ఇప్పటికైనా ప్రబుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి వ్యవసాయ బావులకు నిరంతరం విద్యుత్ సరఫరా అందించి పంటలను కాపాడుకునేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**నర్సంపేట, జనవరి 29, ప్రభాతవార్త**



మహేశ్వరం గురుకులం వ్యవస్థాపకులు సమ్మిరెడ్డి సతీమణి జయ ఆకస్మికంగా మృతిచెందగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**పరామర్శించిన రేవూరి...**

మాజీ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర నాయకులు రేవూరి ప్రకాష్‌రెడ్డి సమ్మిరెడ్డి సతీమణి జయ మృతిపట్ల ప్రగాడ సానుభూతి వ్యక్తం చేశారు. ప్రార్థీవ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఆయనతో పాటు బిజెపి నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, ఎడ్ల అశోక్‌రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# ములుగుకు సమ్మక్కసారక్క నామకరణం చేయాలి..!

-వన దేవతల సన్నిధిలో కరపత్రాల ఆవిష్కరణ -మేడారంలో అన్ని సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో సమావేశం -కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యమే కారణం -అన్ని విధాల వెనుక బడుటకు పాలకులే కారణం -ఆదివాసీ దేవతల జిల్లాగా పేరుపెట్టాలని ఆ రోజే కోరాం .. -ముక్కోటి దేవతల సాక్షిగా 9 మండలాల ప్రజల ఆకాంక్ష -మిమ్మల్ని వందల కోట్లు అడుగుతలేం .. పేరు మాత్రమే..



**తాడ్వాయి, ప్రభాతవార్త :**
ఏజెన్సీ ప్రాంతమైన అభివృద్ధిలో వెనుక బడిన ములుగు జిల్లాకు కోట్లాది మంది భక్తులకు వరాలిచ్చి కోరికలు తీర్చే ఆదిపరాశక్తులైన సమ్మక్క సారలక్క దేవతల నామకరణం చేయాలని జేఏసీ ఆధ్వర్యంలో ఆదివాసీ సమాఖ్య జేఏసీ సంఘం నేతలు డిమాండ్ చేశారు. తాడ్వాయి మండలం మేడారంలోని దేవతల గద్దెల సన్నిధిలో సమ్మక్క సారలక్క నామకరణం చేయాలని కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు అధ్యక్షతన కరపత్రం ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా తెలంగాణ ఉపాధ్యాయ సంఘం, గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పొదెం కృష్ణప్రసాద్ హాజరై మాట్లాడారు. కేసిఆర్ ములుగు జిల్లాకు సమ్మక్క సారక్క నామకరణం చేస్తారని, తెలంగాణ ఉద్యమ సమయంలో వన దేవతల సన్నిధిలో 2013లో హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన హామీని అమలు పరచాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఆదివాసీ హక్కుల పోరాట సమితి రాష్ట్రకమిటీ సైతం ఈ విషయాన్ని గుర్తు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చింత కృష్ణ మాట్లాడుతూ.. కేసిఆర్ ఎందుకు ములుగు జిల్లాకు నామకరణం చెయ్యలేదు .. ఇతర జిల్లాలకు దేవతల పేర్లు పెట్టిన కేసిఆర్ ములుగుకు వచ్చే సరికి వెనకడుగు వేస్తున్నారని అన్నారు. ములుగు జిల్లాలో ఏ అభివృద్ధి కార్యక్రమం జరగలేదన్నారు. అంతేకాకుండా వేముల వాడ రాజన్న సిరిసిల్ల జిల్లాకు, కొమరంభీంకు, భద్రాద్రికొత్తగూడెం జిల్లా, అలాగే యాదాద్రి ఇలా తెలంగాణ జిల్లాల్లో చివరిదిగా భూపాలపల్లికి జయశంకర్ సార్ పేరు పెట్టిన కేసిఆర్‌కు ములుగు అనే సరికి నోరు మెదపకపోవడం సవతితల్లి ప్రేమగా అభివర్ణించారు. అంతే కాకుండా ఈ కరపత్రాల ఆవిష్కరణతో ఉద్యమం ప్రారంభం అవుతుందని తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుడు కొమరయ్య మాట్లాడుతూ .. రాష్ట్రం కూడా సమ్మక్క సారలక్క దయ వల్లనే ఏర్పండిందని అన్నారు. సీఎంగా కేసిఆర్ ప్రమాణం చేసింది కూడా మేడారం దేవతల దయ వల్లనే అని గుర్తించుకోవాలని అన్నారు. ఈ జిల్లానే మర్చిపోతే సబ్బండ వర్గాల ప్రజలు సీఎంను క్షమించరాదని తెలిపారు. వరంగల్ జిల్లాతో పాటు ములుగు జిల్లా కూడా ఉద్యమాలకు పురిటి గడ్డగా నిలిచిందన్నారు. అన్ని ఉద్యమాలకు ములుగు నుండి పునాది పడ్డాయని, ఇది గర్వించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దబోయిన స్వామి, మేడారం యూత్ అధ్యక్షులు సిద్ధబోయిన బోజారావు, జేఏసీ నాయకులు ఓరుగంటి శ్రావణ్‌కుమార్, సొప్పుల రవి, ముంజాల భిక్షపతి, ఇరుగుపైడి, గద్దెల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్‌ను కలిసిన గండ్రకోట

**ములుగు, జనవరి 29, ప్రభాతవార్త :**
ములుగు జిల్లా ఎస్పీ గా పనిచేసి పదోన్నతి పొంది బదిలీ పై వెళ్తున్న సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ ను ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి భర్త, బిఆర్ఎస్ జిల్లా నాయకులు గండ్రకోట సుధీర్ యాదవ్ ఆదివారం ఎస్పీ కార్యాలయంలో



మరా ్యదపూర్వకంగా కలిసి శాలువాతో సత ్కరించారు. జిల్లా ఎస్పీగా విధుల్లో చేరినప్పటి నుండి ములుగు జిల్లాలో శాంతి భద్రతలు, ఆయన చేసిన సేవలను కొనియాడారు. మేడారం జాతర సమయంలో కూడా అరుదైన పాత్ర పోషించడం, అసాంఘిక శక్తుల కార్యకలపాలకు అడ్డుకట్ట వేసి తనదైన మార్కు కనబరిచిన తీరును ఆయన ఈ సందర్భంగా ఎస్పీ తో గుర్తు చేశారు. రానున్న రోజుల్లో జీవితంలో ఇంకా ఎంతో ఉన్నతమైన పదవులను అధిరోహించాలని, ప్రజలకు మరిన్ని సేవలను అందించాలని గండ్రకోట సుధీర్ ఆకాంక్షించారు.

# వచ్చే నెల 3న ధర్నాలను జయప్రదం చేయండి

**- ఎంసీపీఐయూ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపు**

**ములుగు టౌన్, జనవరి 29, ప్రభాతవార్త**
పోడు రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలని, అదనపు కరెంట్ చార్జీలు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ వచ్చే నెల 3న విద్యుత్ సబ్ స్టేషన్‌ల ముందు చేపట్టిన ధర్నాలను జయప్రదం చేయాలని ఎంసీపీఐయూ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపు నిచ్చారు. జిల్లా కేంద్రంలో సుధాకర్ అధ్యక్షతన ఎంసీపీఐయూ జిల్లా కమిటీ సమావేశం ఏర్పాటు చేయగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై అదనపు భారం మోపడం ప్రజావ్యతిరేకచర్య అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి గుండెబోయిన చంద్రయ్య, సభ్యులు మాడిశెట్టి మల్లయ్య, రాస రాజన్న, కామ రాజమల్లు,



సమ్మయ్య, కామ రవి, సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ములుగు ఓఎస్‌డిగా అశోక్ కుమార్



**ములుగు, జనవరి 29, ప్రభాతవార్త :**
ములుగు జిల్లా ఓఎస్‌డిగా అశోక్ కుమార్ ఆదివారం విధుల్లో చేరారు. గతంలో ఇదే జిల్లాలో ఏటూరు నాగారం ఏఎస్పీగా బాధత్యలు నిర్వహించిన ఈయన పదోన్నతి పై ములుగు ఓఎస్‌డిగా విధుల్లో చేరారు.

## నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు యోధుడు నర్సయ్య

**గార్ల, జనవరి29 ప్రభాతవార్త:**



ప్రజల మద్యన తిరుగుతు ప్రజాసమస్యలపై పోరాటాలు సాగించి పరిష్కారదిశగా కృషిసల్పిన నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు యోధుడు తాళ్ళూరి నరసింహరావు నిలిచారని సిపిఎం జిల్లా నాయకులు కందునూరి శ్రీనివాస్ అన్నారు. నర్సయ్య 9వవర్ధంతి సందర్భంగా ఆదివారం మండల పరిధి బుద్దారం క్రాస్‌రోడ్‌లోని స్థూపంవద్ద మండల పార్టి ఆద్వర్యంలో భాగం లోకేశ్వరరావు అద్యక్షతన ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ధనిక కుటుంబంలో పుట్టి బడుగు బలహీనవర్గాల ప్రజలకు అండగా నిలిచి సమస్యల పట్ల స్పందించి పోరాటాలు సాగించి గిరిజనులకు, దళితులకు ఇండ్ల స్థలాలు, సాగుభూములు అందడానికి కృషి సల్పి వారి అభ్యున్నతికి ఎంతగానో కృషి చేశారన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ఆశయాల సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా మండల నాయకులు భూక్య హరినాయక్, గడ్డిపాటి రాజారావు, అంబటి వీరస్వామి, చింత ఎల్లయ్య, ఇమ్మడి గోవిందు, మాళోత్ శాంతికుమార్, బాజీ, మోహన్, వెంకటేశ్వర్లు, రాము, లక్ష్మయ్య, కొండయ్య, మాజీసర్పంచ్ రాందాస్, హరి, డోర్నకల్ మండల నాయకులు వెంకటేశ్వర్లు, మల్లేషం, వీరస్వామి, ప్రజాసంఘాల నాయకులు, తదితరులున్నారు.

## మృతురాలికి నివాళులర్పించిన ఎర్రబెల్లి

**ములుగు, జనవరి 29, ప్రభాతవార్త :**



నల ్లబెల్లి మండల బిజెపి నాయకులు సలావుద్దీన్ అమీనా బీ తన స్వంత గ్రామంలో వయోభారంతో మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి మదన్ మోహన్ రావు గ్రామానికి వచ్చి మృతురాలి పారి ్ధవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి అంత్యక్రియలకు రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఆయన వెంట నాయకులు తడుక అశోక్ గౌడ్, మాచర్ల దేవేందర్ గౌడ్, తక్కళ్లపల్లి దేవేందర్ రావు, కోటి, రాజేష్, రమేష్, జాడి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## అరుదైన పోలీస్ అధికారికి అభినందనలు

**శాలువాతో సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు**

**ములుగు అడిషనల్ ఎస్పీ సేవలు మరువలేనివి**

**బిఆర్ఎస్ జిల్లా నాయకులు గండ్రకోట సుధీర్ యాదవ్**



**ములుగు, జనవరి 29, ప్రభాతవార్త :**
ములుగు జిల్లా నుండి ప్రమోషన్ పొంది బదిలీ పై వెళ్తున్న ఏఎసీ ్ప సుధీర్ ఆర్ కేకాన్‌ను ములుగు ఎంపీపీ భర్త, బిఆర్ఎస్ జిల్లా నాయకులు గండ్రకోట సుధీర్ యాదవ్ ఆదివారం తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములుగు ఏఎస్పీగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి శాంతి భద్రతల పరిరక్షణలో తనకంటూ మార్కు పొందారని అన్నారు. ములుగు ఏఎస్పీగా పదవీ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ప్రజలతో మమేకమవుతూ అటు అధికారులు ఇటు ప్రజలతో ఫ్రెండ్లీగా ఉంటూ ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు అర్థం చెప్పారని ఆయన పేర్కొన్నారు. వరద ముంపు ప్రాంతాల నుండి సురక్షితమైన ప్రాంతాలకు ప్రజలను క్షేమంగా చేరవేయడంలో తనదైనా శైలిలో చెరగని ముద్ర వేశాడని ఆయన తెలిపారు. గత వర్షా కాలంలో కురిసిన వర్షాలకు రోడ్డుపైన పడిన చెట్లను తానే స్వయంగా గొడ్డలితో నరికి చెట్లను తొలగించి ప్రజలకు సేవలందించాడని వివరించారు. సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఓపికగా వింటూ సమస్యల పరిష్కరిస్తూ ప్రజల మన్ననలు పొందాడని తెలిపారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద జాతర అయిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర సమయంలో సమర్ధవంతంగా విధులు నిర్వర్తించారని సుధీర్ యాదవ్ అన్నారు. ములుగు జిల్లాలో ప్రజలకు సేవలందించినందుకు ఆయన ఏఎసీ ్పకి కృతజ్ఞతలు తెలిపారు. తన జీవితంలో ఇంకా ఎన్నో ఉన్నతమైన పదవులను అధిరోహించాలని, ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆయన పేర్కొన్నారు.

## ములుగు ఎస్పీగా విధుల్లో చేరిన గౌస్ ఆలం

**ములుగు, జనవరి 29, ప్రభాతవార్త :**



ములుగు జిల్లా ఎస్పీగా గౌస్ ఆలం ఆదివారం విధుల్లో చేరారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ పదోన్నతి పొంది బదిలీపై వెళ్ళారు. గతంలో ఏటూరునాగారం ఏఎస్పీగా పనిచేసిన గౌస్ ఆలం, ములుగు ఓఎస్‌డి గా కూడా పనిచేసి ఎస్పీగా పదోన్నతి పొంది ములుగు ఎస్పీగా నియామకమై విధుల్లో చేరారు.

# సిద్ధమవుతున్న చింతలగట్టు

## 1 నుండి మినీ జాతర.... నాలుగు రోజుల పాటు భక్తుల సందడి



**గూడూరు, జనవరి 29, ప్రభాతవార్త**

సమ్మక్క పున్నమిగా చెప్పుకునే మాఘ శుద్ధ పౌర్ణిమ తిథి వనదేవతలను కొలుచుకునే భక్తులకు ఎంతో ప్రీతి పాత్రమైనది. సమ్మక్క, సారాలమ్మ తల్లులకు పూజలు చేసి మొక్కులు చెల్లించుకునేందుకు ఆరోజు కోసం ఎదురు చూస్తుంటారు. ఆ తిథి కలిసివచ్చే విధంగా ప్రతి రెండు సంత్సరాలకోసారి మేడారంలో నాలుగు రోజుల పాటుజరిగే ప్రధాన జాతర విశిష్ఠత విశ్వ వ్యాప్తమైన విశయం మనుకు తెలిసిందే. దేశ వ్యాప్తంగా లక్షలాది మంది ఈజాతరకు తరలి వచ్చి వన దేవతలను కొలుచుకోవడం చూస్తూనే ఉన్నాం. మేడారం జాతరకు అనుబంధంగా అనేక ప్రాంతాల్లో కూడా సమ్మక్క, సారాలమ్మ తల్లులకు గద్దెలు ఏర్పాటు చేసి ఎక్కడికక్కడ జాతరలు నిర్వహిస్తున్న విశయం కూడా తెలిసిందే. ఏజెన్సీలోని గూడూరు మండలంలో కూడా మహబూబాబాద్ జాతీయ రహదారిపై వట్టెవాగు వద్ద అటవీ ప్రాంతంలో కూడా సమ్మక్క, సారాలమ్మ తల్లులకు గత కొన్ని సంవత్సరాలుగా పూజలు నిర్వహిస్తున్నారు. చింతలగట్టు జాతర పేరుతో పరిసర గ్రామాల ఆదివాసీలు ఈ జాతరకు శ్రీకారం చుట్టగా యేటేటా ఈ జాతరకు తరలి వచ్చే భక్తుల సంఖ్య కూడా పెరుగుతున్నది. ఏపుగా ఎదిగిన వెదురు లంక వనం, పక్కనే ఉన్న వాగు ఈ జాతరకు ప్రాధాన్యతను తెచ్చిపెడుతున్నాయి. క్రమంగా జాతరకు వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతున్న క్రమంలో ప్రధాన జాతర మాత్రమే కాకుండా మేడారంలో జరిపినట్టుగా ప్రతి సంవత్సరం మాఘ మాసంలో మినీ జాతరను ఇక్కడ కూడా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఈ సంవత్సరం కూడా ఫిబ్రవరి 1 నుండి నాలుగు రోజుల పాటు జాతర నిర్వహణకు చింతలగట్టు ప్రాంతాన్ని సిద్ధం చేసు _న్నారు. విశాలమైన అటవీ విస్తీర్ణంలో దాదాపు రెండెకరాల మేర జాతర ప్రాంగణాన్ని ఏర్పాటు చేసారు. ఈ ప్రాంగణంలో సమ్మక్క, సారాలమ్మ తల్లుల గద్దెలతో పాటు పగిడిద్దరాజు, గోవిందరాజు, నాగులాంబ దేవతల గద్దెలు కూడా ఉన్నాయి. వీటిపై ఏరా _ టు చేసిన శక్తి పీఠాలకు అలంకరణలు చేసి పూజించడం ఆనవాయితి. జాతర ప్రారంభ సూచకంగా ఆదివాసీ సాంప్రదాయంలో ఈనెల 25న మండ మెలిగే వేడుకను కూడా జాతర నిర్వాహకులు ఘనంగా జరిపారు. కాగా జాతరకు తరలి వచ్చే భక్తుల సౌకర్యం ధృష్ట్యా జాతర ప్రాంగణాన్ని మరింత సిద్ధం చేస్తున్నారు. జాతర తేదీలతో పని లేకుండా అప్పుడే భక్తుల తాకిడి కూడా ఈ జాతరకు మొదలైంది. ఒకవైపు ఏర్పాట్లు జరుగుతుండగానే ఆదివారం పలువురు భక్తులు గద్దెల వద్ద తల్లులకు పూజలు జరిపి యాటపోతులు సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా జాతర ప్రధాన పూజారి దారం సిద్దు మాట్లాడుతూ గత సంవత్సరం నిర్వహించిన ప్రధాన జాతరకు వచ్చ్చినట్లు గానే ఈ సారి మినీ జాతరకు కూడా భక్తులు పెద్దెత్తున తరలివచ్చే అవకాశం ఉందని అన్నారు. జాతరకు వచ్చే భక్తుల అవసరాలను ధృష్టిలో పెట్టుకొని అందుకు అవసరమైన ఏర్పాట్లను జాతర కమిటి చేస్తున్నదన్నారు. జాతర నిర్వహణకు అటవీశాఖ అధికారులు కూడా సహకరిస్తున్నారన్నారు. జాతర సాంప్రదాయ రీతిలో ఫిబ్రవరి 1 నుండి తల్లులకు పూజలు ప్రారంభిస్తామని, 2, 3 తేదీల్లో భక్తుల తాకిడి ఉంటుందని తెలిపారు. గ్రామాల్లో జాతర గురించి కరపత్రాలు పంచుతూ ప్రచారం కూడా చేపట్టినట్లు సిద్దు తెలిపారు. భక్తులు పెద్దెత్తున తరలి వచ్చి మినీ జాతరను విజయవంతం చేయాలని కోరారు.







# తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు



**గూడూరు, జనవరి 29, ప్రభాతవార్త**

అనారోగ్యంతో అర్థాంతరంగా తనువు చాలించిన తండ్రికి తానే కొడుకై కూతరే తలకొరికి పెట్టి అంత్యక్రియలు నిర్వహించింది. వివరాలిలా ఉన్నాయి. గూడూరు పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతానికి చెందిన ఎదునూరి సాంబయ్య (40) గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో భాధ పడుతూ ఆదివారం ఉదయం మృతి చెందాడు. కాగా అతనికి సంతానంగా 8వ తరగతి చదువుతున్న రమ్యశ్రీ అనే ఒక్కతే కూతురు ఉంది. కొడుకులు లేకపోవడంతో బంధువుల సూచన మేరకు రమ్యశ్రీ తన తండ్రికి తలకొరివి పెట్టి అంత్యక్రియలు నిర్వహించింది. ఇదిలా ఉండగా మృతుడు సాంబయ్య బిఆర్ఎస్ పట్టణ మాజీ అధ్యక్షుడు ఎదునూరి వెంకటేశ్వర్లు సోదరుడు కావడంతో మృతుడి కుటుంబ సభ్యులను మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ పరామర్శించారు. మృతదేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. స్థానిక సర్పంచ్ రమేష్‌నాయక్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు భరత్‌కుమార్‌రెడ్డిలతో పాటు పలువురు నాయకులు కూడా పరామర్శించిన వారిలో ఉన్నారు.

# మల్లూరు ఆలయంలో భద్రాచలం ఏఎస్పీ

## కుటుంబ సమేతంగా దర్శించుకున్న ఏఎస్పీ

**మంగపేట జనవరి29, ప్రభాతవార్త**



రెండవ యాదగిరిగుట్టగా ప్రసిద్ధి చెందిన మల్లూరు శ్రీహేమాచల లక్ష్మీనర్సింహా స్వామి ఆలయంలో భద్రాచలం ఏఎస్పీ రోహిత్‌రాజు కుటుంబ సమేతంగా ఆదివారం దర్శించుకున్నారు. ఆలయ సాంప్రదాయ ప్రకారం వారికి అర్చకులు స్వాగతం పలికారు. గోత్రనామాలతో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మంగపేట మండలంలోని మల్లూరు శ్రీహేమాచల లక్ష్మీనర్సింహా స్వామి ఆలయానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని, పురాతనమైన స్వయంభు దేవాలంగా చరిత్ర చెప్తుందని అర్చకులు వివరించారు. పవిత్ర జలం చింతామణి, ఆలయ చరిత్రను వారి కుటుంబ సభ్యులకు వివరించారు. స్వామి వారి విశిష్టతను వివరించారు. తదనంతరం ఆశీర్వచనం, శేషవస్త్రాలను ఏఎస్పీకి అందించారు. తీర్ధ ప్రసాధాలను అందించారు. ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది, ఆయన వెంట మంగపేట ఎస్ఐ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజానికి వాస్తవాలు అందించే ఏకైక జాతీయ పత్రిక వార్త

## మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**ప్రభాతవార్త, సంగెం**

సమాజానికి నిర్భయంగా వాస్తవ కథనాలు అందించే ఏకైక జాతీయ దినపత్రిక ఒక్క వార్తాయే అని తెలంగాణ రాష్ట్ర పంచాయితీ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. పర్వతగిరి మండల కేంద్రంలో పర్వతాల శివాలయంలో శివలింగ ప్రతిష్టాపన శుభసందర్భంలో తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌తో కలిసి వార్తా జాతీయ దినపత్రిక 2023 నూతన సంవత్సర కాలమాన పత్రిక (క్యాలెండర్)ను శనివారం శుభ గడియల్లో శివాలయ సందర్శనకు వచ్చిన అశేష భక్తజన సమూహంలో మంత్రి దయాకర్ రావు కాలమాన పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో పత్రికలు ప్రజల, ప్రభుత్వాలకు మధ్య వారధిగా పని చేయాలని పత్రికలు మీడియా సంస్థలు లేకుంటే సమాజ అభివృద్ధి కుంటుపడే ప్రమాదం ఉంటుందని ప్రభుత్వాలకు అండగా ఉండే పత్రికలు మీడీయా సంస్థలు మాత్రమే అని అన్నారు. అందులో కొన్ని పత్రికలు అవాస్థవాలతో ప్రజలనీ, ప్రభుత్వాలను గందరగోళానికి గురిచేస్తున్నాయని ప్రభుత్వానికి తెలియజేసే వాస్తవాలు మాత్రమే రాస్తూ ప్రజాపక్షం వైపు లోతైన అధ్యయనాలు వెలికి తీస్తూ వారి శ్రేయస్సుకోసం మంచి కథనాలతో ప్రభుత్వాలకు సందేశాలు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మామునూరు ఏసీపీ నరేష్ కుమార్, ప్రపంచ ప్రఖ్యాత గిన్నీస్ వరల్డ్ రికార్డు అవార్డు గ్రహీత డాక్టర్ శాంతి కృష్ణ ఆచార్య, పర్వతగిరి మండల జడ్పీటీసీ, ఎంపీపీ, వార్తా వరంగల్ జిల్లా ప్రతినిధి డెక్క సాయి కుమార్, వార్తా సీనియర్ జర్నలిస్టు రంగరాజు రత్నాకర్ రావు, పర్వతగిరి వార్తా జర్నలిస్టు దొడ్డ రమేష్,నాయకులు గట్ల శ్రీనివాస్, నాంపెల్లి రాంబాబు, మండల ప్రజాప్రతినిథులు వివిధ గ్రామాల సర్పంచ్‌లు ఎంపీటీసీలు నాయకులు, జర్నలిస్టులు ప్రజలు పాల్గొన్నారు.






# దళితులు ఆర్థికంగా ఎదగాలి : ఎమ్మెల్యే

## దళితబంధు ట్రాక్టర్ల పంపిణీ

**ఐనవోలు,జనవరి29,ప్రభాతవార్త**

దశబ్దాలుగా సామాజిక వివక్షతకు అణిచివేతకు గురైన దళితులు ఆర్థిక సాధికారత,స్వావలంబన సాధించి సమాజంలో ఉన్నతంగా జీవించాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ దళిత బంధు పథకానికి శ్రీకారం చుట్టారని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు.మండలంలోని పెరుమాండ్లగూడెం గ్రామానికి దళితబంధు పథకం ద్వారా మంజూరైన 9ట్రాక్టర్లను ఆదివారం హన్మకొండ హంటర్‌రోడ్డులోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో లబ్దిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. దళిత బంధు పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా స్థిరపడాలని లబ్దిదారులకు సూచించారు.ఉపాధి పొందడమే కాకుండా నలుగురికి పని కల్పించాలన్నారు.కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు,ఎంపీపీ మార్నేని మధుమతి రవీందర్‌రావు,ఎస్సీ కార్పొరేషన్ ఈడి మాధవి,జడ్పీ కో-ఆప్షన్ మెంబర్ ఉస్మాన్‌అలీ, మండల కో-ఆప్షన్‌మెంబర్ గుంషావలీ,సర్పంచ్ పిడుగు రజిత, ఎంపీటీసీ అరుణ, నందనం సొసైటీ వైస్ చైర్మన్ తక్కెలపల్లి చందర్‌రావు ,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పోలేపల్లి శంకర్‌రెడ్డి,ప్రధాన కార్యదర్శి బు ర



రాజశేఖర్,నియోజకవర్గ అధికార ప్రతినిధి మిద్దెపాక రవీందర్,మండల రైబస కో-ఆర్డినేటర్ మజ్జిగ జైపాల్, మల్లన్న ఆలయ మాజీ చైర్మన్ మునిగాల సమ్మయ్య,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించిన కార్పోరేటర్



**హసన్‌పర్తి ప్రభాతవార్త జనవరి 29:**
హసన్‌పర్తి మండలంలోని 55వ డివిజన్ పరిధి భీమారవ గ్రామంలో నూతనంగ నిర్మంచనున్న పది లక్షల విలువ చేసే సిసి రోడ్డు అభివృద్ధి పనులను స్థానిక కార్పోరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు అటకం రవిందర్, జనర్ సెక్రెటరి నాయకపు శ్రీనివాస్, ఉపాధ్యాక్షుడు సంగాల చిన్న, ఎర్రగుట్ట ఆలయ డైరెక్టర్ భరత్, డివిజన్ యూత్ అధ్యక్షుడు గుంజె సాయి కుమార్, గ్రామశాఖ అధ్యక్షుడు రాయకంటి సరేశ్, జిల్లాల యూత్ నాయకులు ఆరెపల్లి రాజు, గ్రామ శాఖ ఎస్సీ సెల్ అధ్యక్షుడు సంగాల శంకర్ కాలనీ పెద్దలు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఏకదినమే ఏక్ కరోడ్ పోస్టల్ అకౌంట్స్ ప్రారంభం
### పోస్టల్ అసిస్టెంట్ సూపరింటెండ్ నసునూరి ప్రభాకర్



**హసన్‌పర్తి ప్రభాతవార్త జనవరి 29:**
నేటి నుండి ఏక్ దిన్‌మే ఏక్ కరోడ్ భారత తపాల శాఖ ఆద్వర్యంలో ఈ నెల 30వరకు పోస్టల్ అకౌంట్స్ ప్రారంభం కానున్నాయని పోస్టల్ అసిస్టెంట్ సూపరింటెండ్ నసునూరి ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ తపాలా కార్యాలయంలో ఖాతా తీసుకునే సౌకర్యాన్ని భారత ప్రభుత్వ కల్పిస్తుందని జిల్లాలోని హెడ్ పోస్టాఫీస్ కేంద్రాల్లో ఈ అవకాశం అందుబాటులో ఉంటుందని తెలిపారు. నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని భారత ప్రభుత్వం సేవలు వినియోగించు కోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పిఎం బంగారు నాయుడు, పోతరాజు శ్రీకాంత్ పాల్గొన్నారు.

## వెంకటేశ్వర పాఠశాల 92,93 పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**మామునూర్ ప్రభాతవార్త జనవరి 29:**
గ్రేటర్ వరంగల్ మహానగరంలోని కరీమాబాద్ ఉర్సు శ్రీ వెంకటేశ్వర పాఠశాల 92,93 ఎస్.ఎస్.సి పూర్వ విద్యార్థుల సమ్మేళనం వేడుకలు ప్రధాన ఉపాధ్యాయులు సోమ శేఖర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమరికి విద్యా బుద్ధులు నేర్పిన ప్రధాన ఉపాధ్యాయులకు పూర్వ విద్యార్థుల కమిటి అధ్యక్షుడు వరిపెల్లి రవి, సెక్రెటరి ఎర కోటేశ్వర్ ఆధ్వర్యంలో పూల మాలలతో శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తమ జీవితాలను తీర్చిదిద్దిన పాఠశాలకు తమ వంతు సహాయంలో భాగంగా పూర్వ విద్యార్థుల కమిటి ఆధ్వర్యంలో స్పోర్ట్స్ విభాగంకు సంభందించిన వస్తువులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల కమిటి బాధ్యులు రాయశెట్టి శ్రీనివాస్, మేరుగు పూర్ణచందర్, లక్కాకుల శ్యాం, అప్పాల నాగరాజు, పుట్ట భోగేశ్వర్, పల్నాటి భాస్కర్ తదితరుల పాల్గొన్నారు.

## అంబేడ్కర్ విగ్రహానికి భూమి పూజ



**మామునూర్ ప్రభాతవార్త జనవరి 29:**
గ్రేటర్ వరంగల లోని 43వ డివిజన్ నక్కలపల్లి గ్రామంలో అంబేడ్కర్ విగ్రహానికి భూమి పూజ కార్యక్రమం జాతీయ మాల మహానాడు ఉపాధ్యాక్షుడు మన్నె బాబూరావు ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మహంకాళి, జిల్లా ఇంచార్జి బన్న ప్రభాకర్ పాల్గొని భూమి పూజలో పాల్గొన్నాడు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ కల్పించిన హక్కుల ద్వారానే స్వేచ్ఛగా మనం బ్రతుకు తున్నామని అన్నారు. అలాంటి మహనీయుడని ఆయన విగ్రహంకు భూమి పూజచేయడం సంతోషకరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉసిల్ల మల్లయ్య, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటి సభ్యులు హన్మకొండ జిల్లా సింగారపు రవి ప్రసాద్, గ్రేటర్ వరంగల్ మాల మహానాడు అధ్యక్షుడు అంకేశ్వరపు రామ్ చందర్, హన్మకొండ జిల్లా ఎపాధ్యాక్షుడు బందేల హరి ప్రసాద్, ఐనవోలు మండల అధ్యక్షుడు అంకూస్ రవి ప్రసాద్, గ్రేటర్ మాల మహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్ కంకణాల తిరుపతి, ఎర్ర రాములు, ఉసిల్ల నర్సింగారావు. ఎడ్ల అయిలయ్య, మన్నె సాంబయ్య, ఎర్ర కిష్టయ్య. ఎర్ర సాంబయ్య, పర్శాల తరుణ్, పాకనాటి చిన్న రవి, ఉసిల్ల ప్రభాకర్, ఎర్ర జయభాయి, ఉసిల్ల సుధాకర్, బన్న నర్సింగం, తదితరులు పాల్గొన్నారు.

## ఈస్ట్ జోన్ నూతన డిసిపిగా పుల్లా కరుణాకర్

**వరంగల్ క్రైం ప్రభాతవార్త జనవరి 29:**



రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఈస్ట్ జోన్ నూతన డిసిపిగా పుల్లా కరుణాకర్ ఆదివారం బిదిలీపై వెల్తున్న మాజీ డిసిని కె.వెంకటలక్ష్మి నుండి భాధ్యతలు స్వీకరించారు. గతంలో హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామానికి గ్రూప్ వన్ అధికారిగా పోలీస్ శాఖలో కడప జిల్లా ప్రొద్దుటూర్, షాద్‌నగర్, జగిత్యాలతో పాటు సిఐడిలో డిఎస్పీగా విధులు నిర్వహించారు. 2017లో అదనపు ఎస్‌పిగా పదోన్నతిపై హైద్రాబాద్ ట్రాఫిక్ విభాగంలో అదనపు డిసిపి హోదాలో పనిచేశారు. 2021లో ఎస్పీగా పదోన్నతి పొంది ప్రస్తుతం వరంగల్ కమీషనరేట్ కు బదిలీసే వచ్చారు. ఈ సందర్భంగా ఈస్ట్ జోన్ పరిధిలోని ఎసిపిలు ఇన్స్‌పెక్టర్లు ఎస్సైలు తదితర సిబ్బంది డిసిపిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## సబ్‌స్టేషన్‌లో కాంగ్రెస్ నాయకుల ధర్నా



**ఐనవోలు,జనవరి29,ప్రభాతవార్త**
మండలంలోని వెంకటాపురం గ్రామంలో గల సబ్‌స్టేషన్‌లో కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఏసిడి బిల్లుకు నిరసనగా ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా మండల నాయకులు సమ్మెట మహేందర్ మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం ఏసిడి బిల్లు పేరుతో ప్రజల వద్ద నుండి దోచుకునే ప్రయత్నమని విమర్శించారు. బడుగు బలహీన వర్గాల ప్రజలపై ఏసిడి బిల్లు పెనుభారంగా మారనుందన్నారు. కార ్యక్రమంలో మండల నాయకులు సమ్మెట మహేందర్, కూస చిరంజీవిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మేటి చిరంజీవి, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.




## 3, 18 డివిజన్‌లలో పలు నిర్మాణాల తొలగింపు



**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**
బల్దియా పరిధిలోని 18వ డివిజన్ లేబర్ కాలనీలో అక్రమంగా చుట్టూ ప్రహరీగోడను నిర్మించిన నేపథ్యంలో అట్టి నిర్మాణాన్ని జిల్లా ఎన్ఫోర్స్‌మెంట్ బృందం ఆధ్వర్యంలో బల్దియా డీ.ఆర్.ఎఫ్ టీం అట్టి నిర్మాణాన్ని తొలగించడం జరిగింది. రోడ్‌ను ఆక్రమించుకొని పిల్లర్‌లను నిర్మాణం చేసిన క్రమంలో నగర పరిధి 3వ డివిజన్ ఆరేపల్లిలో స్థానికుల ఫిర్యాదు మేరకు అట్టి నిర్మాణాన్ని డీ.ఆర్.ఎఫ్ బృందం తొలగించారు. నగరంలో అనధికారికంగా స్థలాలను ఆక్రమించుకొని ఎవరైన నిర్మాణాలు చేపట్టితే కఠిన చర్యలు తీసుకొని, క్రిమినల్ కేసు నమోదు చేయడంతో పాటు అట్టి నిర్మాణాలను తొలగించడం జరుగుతుందని జీడబ్ల్యూఎంసీ సిటీ ప్లానర్ వెంకన్న తెలిపారు. ప్రజలు టీఎస్‌బిపాస్ ద్వారా అనుమతి పొందిన తర్వాత మంజూరు చేసిన ప్లాన్ (నక్షా) ప్రకారమే నిర్మాణాలు చేపట్టాలని ఎలాంటి ఆక్రమణలు లేకుండా భవనాలు నిర్మించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ పోలీస్ ఆర్ అండ్ బి ఇరిగేషన్, పంచాయితీ రాజ్, బల్దియా అధికారులు, డీఆర్ఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వార్త క్యాలండర్‌ను ప్రారంభించిన జడ్పీ చైర్మన్



**భీమదేవరపల్లి ప్రభాతవార్త జనవరి 29:**
జాతీయ దిన పత్రిక వార్తా క్యాలండర్ ను మండల కేంద్రంలో జడ్పీ చైర్మన్ సధీర్ కుమార్ ముఖ్య అతిదిగా పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా ప్రజలకు ప్రభుత్వాలకు వారదిగా గత 26 సంవత్సరాలుగా సేవలు అందించడం సామాన్య విషయం కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మార్నాటి మహేందర్ రెడ్డి, మైనారిటీ సీనాయర్ నాయకులు నవాబ్ పాషా, చాంద్ పాషా, మాడుగుల అశోక్, గ్రామ బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి గుడి కందుల పూర్ణచందర్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్లన్నగుడి ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్సీ కడియం

**చిల్పూర్, జనవరి29 ప్రభాతవార్త :**



చిల్పూరు మండలం రాజవరం గ్రామంలో ఆదివారం యాదవుల కులదైవం అయిన టువంటి మల్లన్న పట్నాలలో ఎమ్మెల్సీ కడియం శ్రీహరి హాజ రయ్యారు. ఈసందర్భంగా యాదవులు ఎమ్మెల్సీ కడియం శ్రీహరితో మాట్లాడుతూ యాదవులకు ప్రత్యేక భవనం ఏర్పాటు చేయించాలని కోరగా స్పందించిన కడియం తన సీడీసీ నిధుల నుంచి మంజూరయ్యేలా చూస్తానని వారికి హామీ ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్, ఎంపీటీసీలు, కడియం యువసేనే సభ్యులు, యాదవ సంఘం కులపెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అసమర్థ పాలనలో కేసీఆర్ ప్రభుత్వం..!

- సొంతపార్టీ నాయకులను కాపాడుకోలేని దుస్థితి..!!
- జీతాలు ఇవ్వలేని నిస్సహాయస్థితిలో ప్రభుత్వం
- బీజేపీ కార్యవర్గసభ్యులు, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్



జనగామ టౌన్, జనవరి29 ప్రభాతవార్త : సొంతపార్టీ నాయకులను కాపాడుకోలేని అసమర్థ కేసీఆర్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చలేని దుస్థితిలో ఉందని, ప్రజలకు ఏం మేలు చేస్తుందని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, హుజురాబాద్ శాసనసభ్యులు ఈటల రాజేందర్ విమర్శించారు. భారతీయ జనతాపార్టీ జిల్లా కార్యాలయంలో భారత ప్రధాని నరేంద్రమోదీ మన్‌కిబాత్ కార్యక్రమం బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్‌రెడ్డి నాయకత్వంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, హుజురాబాద్ శాసనసభ్యులు ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చలేని దుస్థితిలో ఉందని, ఈరోజు 15వ ఫైనాన్స్ కమిషన్ ద్వారా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతోనే గ్రామాలలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, అభివృద్ధిలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, దీనికి నిదర్శనం రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని మున్సిపాలిటీలలో సొంతపార్టీ కౌన్సిలర్లు కార్పోరేటర్లు టీఆర్ఎస్ పార్టీకి తిరుగుబాటు జెండా ఎగరేసి ప్రత్యేకమైన క్యాంపు నిర్వహిస్తున్నారని, సొంతపార్టీ నాయకులను కాపాడుకోలేని అసమర్థ ప్రభుత్వం ప్రజలకు ఏం మేలు చేస్తుందని వారు విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఆత్మహత్య చేసుకున్న రైతుల సంఖ్య విపరీతంగా పెరిగిపోయిందని నిరుద్యోగం విలయతాండవం చేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని నిస్సహాయ స్థితిలో ఉన్నదని, రాష్ట్రాన్ని తాగుబోతుల తెలంగాణగా మార్చారని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో నిజమైన ప్రత్యామ్నాయం భాజపా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గాడిపల్లి ప్రేమలతారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు సౌడరమేష్, శివరాజ్‌యాదవ్, దళితమోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్ హరిశ్చంద్ర గుప్తా, జిల్లా ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప, అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్, పార్లమెంట్ కోకన్వీనర్ కొంతం శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు వారణాసి పవన్‌శర్మ, గిరిజన మోర్చ ఉపాధ్యక్షులు దేవర ఎల్లయ్య, బక్కనాగరాజు, ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షుడు గుజ్జుల నారాయణ, పెద్దోజు జగదీష్, పట్టణ ప్రధాన కార్యదర్శి సంపత్, కోటవినోద్, చంద్రం పాల్గొన్నారు.

## సంక్రాంతి జాతీయ పురస్కారం అందుకున్న చిలుమోజు సాయికిరణ్

నగామ కల్చరల్, జనవరి29 ప్రభాతవార్త : కన్నతల్లి ఫౌండేషన్ వరంగల్ ఆధ్వర్యంలో జనగామకు చెందిన శ్రీసాయికిరణ్ మ్యూజికల్ ఛానల్ అధినేత, సంగీత దర్శకులు చిలుమోజు సాయికిరణ్‌కు సంక్రాంతి జాతీయ పురస్కారం లభించింది. ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కొండమీది రాజన్‌బాబు నిర్వహణలో ఆదివారం వరంగల్‌లో సంక్రాంతి జాతీయ పురస్కారాన్ని చిలుమోజు సాయికిరణ్ అందుకున్నారు. కళా సాహితీ సాంస్కృతిక రంగాలలో చిన్నవయసులో రాణిస్తున్న సాయికిరణ్‌ని గుర్తించి ఈ అవార్డును ప్రధానం చేశారు. ప్రముఖులు ఆయుర్వేద డాక్టర్ పాములపర్తి రామారావు, కంచర్ల గోవన్న పదవతరం వారసుడు కంచర్ల శ్రీనివాస్, డాక్టర్ చింత శారద, డాక్టర్ ఎస్.నాగమణి, మరుపల్లిరవి తదితర ప్రముఖుల చేతుల మీదుగా ఘనంగా శాలువా, మెమెంటో సర్టిఫికెట్‌తో సాయికిరణ్‌కు అవార్డును ప్రధాన చేశారు. ఈసందర్భంగా సిద్దిపేట జిల్లా సీనియర్ కళాప్రసాద్ జనగామ కవులు, కళాకారులు జి.కృష్ణ, పెట్లోజు సోమేశ్వరచారి, అయిలా సోమనర్సింహచారి, లగిశెట్టి ప్రభాకర్, గద్దం మనోజ్‌కుమార్ సాయికిరణ్‌ను అభినందించారు.

# విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధం కావాలి




కొడకండ్ల, జనవరి29 ప్రభాతవార్త : మండలకేంద్రంలో తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజీలో ఈసంవత్సరంలో రానున్న పదవ తరగతి, ఇంటర్ పరీక్షలకు విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో హాజరు కావాలని, నిర్ణీత సమయం కంటే అరగంట ముందుగా పరీక్షాకేంద్రానికి హాజరు కావాలని టీఎస్ఆర్ఎస్ ప్రిన్సిపాల్ తమ్మి దిలీప్‌కుమార్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలపై సన్నద్ధత, ప్రేరణ కార్యక్రమంలో పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులకు పాఠ్యాంశ నిపుణులతో పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలి, ఏకాగ్రత, తదితర అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వందేమాతరం ఫౌండేషన్ స్ఫూర్తి ప్రధాత రవీందర్, ఏటీపీ స్రవంతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



బచ్చన్నపేట, జనవరి29 ప్రభాతవార్త : 2005-06సంవత్సరంలో పదవ తరగతి బచ్చన్నపేట మండలం పోచన్నపేట ఉన్నత పాఠశాలలో కలిసి చదువుకున్నారు. 17సంవత్సరాల తరువాత ఆదివారం ఓప్రైవేటు ఫంక్షన్‌హాల్‌లో కలుసుకున్నారు. చిన్ననాటి మిత్రులంతా కలుసుకోని ఆత్మీయంగా పలకరించుకున్నారు. ఈసందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. అనంతరం వారి గురువులను సన్మానించారు. పూర్వ ఉపాధ్యాయులు బాలకుమార్, సరస్వతి, అయిలయ్య, కృష్ణ, లక్ష్మారెడ్డి, అంబదాసు, కరుణాకర్, కృష్ణ, జ్యోతి పూర్వ విద్యార్థులు దావూద్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త

## సీసీరోడ్డు పనులు ప్రారంభించిన ఎంపీటీసీ



స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి29 ప్రభాతవార్త : డివిజన్ కేంద్రంలోని 8వ వార్డులో సీసీరోడ్డు పనులను ఎంపీటీసీ గన్ను నర్సింహులు ప్రారంభించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాట్లాడుతూ గ్రామాలలో అంతర్గత సీసీరోడ్ల నిర్మాణానికి సీఎం కేసీఆర్ చేయూత ఇస్తున్నారని అన్నారు. అందులో భాగంగా రూ.2.50లక్షల ఎస్ఎఫ్‌సి నిధుల ద్వారా రెడ్డిమెస్‌కు వెళ్లే రోడుడ్డను ఆనుకుని సీసీరోడ్డు పనులు చేపట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గోనెల ఉపేందర్, వార్డుసభ్యుడు కుంభం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్దేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి



బచ్చన్నపేట, జనవరి29 ప్రభాతవార్త : మండలంలోని కొడ్వటూరు సిద్దులగుట్ట సిద్దేశ్వరస్వామి దేవస్థానం దేవాలయం నందు మహాశివరాత్రి 2023జాతర బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని జనగామ జిల్లా రైతు కన్వీనర్ ఇర్రి రమణారెడ్డి తెలిపారు. ఆదివారం దేవస్థాన ఆలయ ప్రాంగణంలో ఆలయ ఈవో చిందం వంశీ సమక్షంలో శివరాత్రి జాతరపై సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇట్టి సమావేశంలో ఉత్తర ద్వారా మెట్లకు దాత చంద్రకళ గ్రానైట్ వేయడానికి అంగీకరించారన్నారు. ఆలయ అభివృద్ధికి దాతల సహాయం ఎంతో అవసరమని, ఇందుకు ప్రతీ ఒక్కరి కృషి అవసరం అన్నారు. సమీక్ష సమావేశంలో ఈవో చిందం వంశీ, ప్రధాన అర్చకుడు ఓం నమశ్శివాయ, జిల్లాపరిషత్ వైస్‌చైర్‌పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మీ అంజయ్య, ఎంపీపీ బావండ్ల నాగజ్యోతి, క్రిష్ణంరాజు, కొడ్వటూరు గ్రామసర్పంచ్ గంగం సతీష్‌రెడ్డి, దేవాలయ అర్చక, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## జానపద గాయని కనకవ్వకు దివంగతకవుల క్యాలెండర్ అందచేత

జనగామ, జనవరి29 ప్రభాతవార్త : జనగామ జిల్లా కవులు కళాకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి ముద్రించిన జిల్లా దివంగత కవుల జయంతి వర్ధంతుల క్యాలెండర్‌ను తెలంగాణ ప్రముఖ జానపద గాయనీ కనకవ్వకు అందచేశారు. ఆదివారం జనగామ కామాక్షి ఫంక్షన్‌హాల్‌లో ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొనడానికి వచ్చిన సందర్భంగా కవుల కళాకారుల ఐక్యవేదిక కన్వీనర్, ప్రధాన సంపాదకులు జి.కృష్ణ, జనగామ రచయితల సంఘం అధ్యక్షులు అయిలా సోమనర్సింహాచారి, శ్రీశ్రీకళావేదిక అధ్యక్షులు లగిశెట్టి ప్రభాకర్ కలిసి వేదికపైన అందచేశారు.

# తాడిచర్లలలోఓ చోరీ..

**-రూ.వేల అభరణాలు, నగదు మాయం**

**-రంగంలోకి క్లూస్ టీమ్, దర్యాప్తు చేస్తున్న పోలీసులు**




**మల్హర్‌రావు, జనవరి 29, ప్రభాతవార్త**

మండలకేంద్రమైన తాడిచర్లలోని ఓఇంట్లో పట్టపగలే దొంగలు హల్చలన సృష్టించారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంట్లోకి చొరబడి బీరువాలోని నగదుతో పాటు రెండున్నర తులాల బంగారం, 16తులాల వెండి పట్టీలు మొత్తం సుమారు 90.700విలువ గల నగదు, నగలు అపహరించిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. కొయ్యూరు పోలీసులు, బాధితురాలు పన్నాల పోచక్క తెలిపిన వివరాల ప్రకారం తన కుమారుడు పన్నాల కుమార్‌కు సంబంధించిన రెండున్నర తులాల బంగారం, 16తులాల వెండి పట్టీలతో పాటు రూ.50వేల నగదును తమ ఇంటిలోని బీరువాలో భద్రపర్చుకొని వ్యక్తిగత పనిపై శనివారం ఊరికి వెళ్లి సాయంత్రం ఇంటికి వచ్చి చూడగా ఇంట్లోని వస్తువులు చిందరవందరగా పడి, నగదు, బంగారం మాయం మాయం అయినట్లుగా గమనించి లబోదిమన్నారు. బాధితురాలు పన్నాల పోచక్క ఫిర్యాదు మేరకు కొయ్యూరు ఎస్ఐ వడ్లకొండ నరేష్ నరేష్ కేసు నమోదు చేసి క్లూస్ టీంతో పరిశీలించి ఫింగర్ ప్రింట్స్ సేకరించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.




## అధికారుల పర్యవేక్షణ లేక నిధుల దుర్వినియోగం

**-ప్రజాసంఘాల నాయకుల ఆరోపణ**



**మల్హర్‌రావు, జనవరి 29, ప్రభాతవార్త**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న పనులపై ఏఈ, ఏఈఈల పర్యవేక్షణ లేకపోవడంతో అభివృద్ధి నిధులు దుర్వినియోగం అవుతున్నాయని ప్రజాసంగాల నాయకులు పీక కిరణ్, అక్కల బాపు యాదవ్, పన్నాల కుమారస్వామి ఆరోపించారు. ఆదివారం మండలంలోని కొయ్యూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ..కాటారం సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల్లో నియోజకవర్గ ఎమ్మెల్యే, ఇద్దరు జెడ్పీయ ఛైర్మన్‌లు ఉండి విద్యా వ్యవస్థను గాలికి వదిలేశారని ఆరోపించారు. ఈప్రాంత నాయకుమలమని చెప్పుకుంటున్న నాయకులకు విద్యా వ్యవస్థపై పట్టింపు లేదని విమర్శించారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఏఈ, ఎంఈఈల పర్యవేక్షణ లేక పనుల్లో నాణ్యత లేక గుత్తేదారులు ఇష్టారాజ్యంగా పనులు చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి దుర్వినియోగం అయినా నిధులపై చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

# బాధిత జర్నలిస్ట్‌ను పరామర్శించిన పుట్ట మధు



**కాటారం, జనవరి 29, ప్రభాతవార్త**

కాటారం మండలం పాత్రికేయులు, కాటారం ప్రెస్ క్లబ్ సభ్యులు మెండ మల్లేష్‌ను ఆదివారం బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ ఛైర్మన్ పుట్ట మధు పరామర్శించారు. విధి నిర్వహణ నిమిత్తం పనులు ముగించుకొని తన ద్విచక్రవాహనంపై ఇంటి కొస్తున్న తరుణంలో ఆకస్మాత్తుగా అటవీ పందులు అడ్డురావడంతో ప్రమాదానికి గురైనట్లు తెలిపారు. ఆసుపత్రి చికిత్స అనంతరం ఇంటికి రాగా మల్లేష్ ఇంటికి వెళ్లి పుట్ట మధు ఆరోగ్య పరిస్థితి పట్ల వాకబు చేసి పరామర్శించారు. పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు జక్కు రాకేష్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట జనార్ధన్, బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, బిఆర్ఎస్ సీనియర్ మహిళ నాయకురాలు శ్రీలక్ష్మీ చౌదరి, బొడ్డు రాజబాపు ఉన్నారు.

# వైద్యాధికారిణీ సన్మానించిన నాయకులు



**కాటారం, జనవరి 29, ప్రభాతవార్త**

కాటారం మండలకేంద్రంలో గల ప్రాథమక ఆరోగ్య కేంద్రం వైద్యురాలుగా విధులు నిర్వహిస్తున్న వైద్యాధికారిణీ డాక్టర్ మౌనికను స్థానిక నాయకులు ఆదివారం మర్యాద పూర్వకంగా కలుసుకొని శాలువాతో ఘనంగా సన్మానించారు. మండలంలోని గ్రామాలల్లో వైద్య సేవలు అందుబాటులో లేవనే విధంగా సేవలను ముమ్మరంగా కొనసాగించి ఈప్రాంతానికి సేవ చేయాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో కొట్టె శ్రీహరి, కొట్టె ప్రభాకర్, జక్కు మొగిలి, పసుల రాంచందర్, కొట్టె జనార్ధన్ తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ సబ్ డివిజన్ యూత్ అధ్యక్షునిగా నాయిని శ్రీనివాస్



**కాటారం, జనవరి 29, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కాటారం సబ్ డివిజన్ ఇంచార్జ్‌గా కాటారం మండలకేంద్రానికి చెందిన కాటారం ఉప సర్పంచ్, సీనియర్ నాయకులు నాయిని శ్రీనివాస్ నియమితులైనట్లు బిఆర్ఎస్ వర్గాలు ఆదివారం తెలిపారు. ఈమేరకు కాటారం మండలకేంద్రంలో బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ ఛైర్మన్ పుట్ట మధు, జయశంకర్ భూపాలపల్లి జెడ్పీ ఛైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ నియామకపు ఉత్తర్వులను నేరుగా అందజేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా నాయిని శ్రీనివాస్ మాట్లాడుతూ..నియామకానికి సహకరించిన మంథని మున్సిపల్ ఛైర్‌పర్సన్ పుట్ట శైలజ, జిల్లా నాయకులు జక్కు రాకేష్‌లతో పాటు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



**త్రిపురారం, జనవరి 29 ప్రభాతవార్త**

త్రిపురారం మండలం మర్రిగూడెం గ్రామానికి కుంచం జ్యోతికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును సర్పంచ్ బాలిశెట్టి పద్మ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదలకు మెరుగైన కార్పొరేట్ వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు బాలిశెట్టి శ్రీనివాస్, బిట్టు శేఖర్, బిక్షమయ్య, అశోక్, జానకిరాములు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం పాదయాత్రను విజయవంతం చేయాలి

**మాడ్గులపల్లి, జనవరి 29 ప్రభాతవార్త:**

మండలంలోని పాములపాడు గ్రామం నుండి మాడ్గులపల్లి మండల కేంద్రం వరకు ఉన్నటు వంటి బీటీ రోడ్డును డబుల్‌రోడ్డుగా విస్తరణ చేయాలని కోరుతూ మాడ్గులపల్లి మండల సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పాదయాత్రను విజయవంతం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. ఆదివారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ 30వ తేదీ సోమవారం ఉదయం 10గంటలకు పాములపాడు గ్రామంలో మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగన్న, నల్లగొండ జిల్లా సీపీఐఎం పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డిలు ముఖ్యఅతిథిగా పాల్గొని పాదయాత్రను ప్రారంభించి పాల్గొనడం జరుగుతుందన్నారు. మాడ్గులపల్లి మండల కేంద్రం వరకు బీటీ రోడ్డును డబుల్‌రోడ్డుగా విస్తరణ చేయాలని కోరుతూ నిర్వహించే పాదయాత్రలో ఈ ప్రాంత ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఇందుగుల గ్రామపంచాయతీ సర్పంచ్ ఎర్ర కన్నయ్య, సీపీఎం మండల సహాయ కార్యదర్శి పుల్లెంల శ్రీకర్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దేవిరెడ్డి అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద భీమా అమలు పట్ల హర్షం

**త్రిపురారం, జనవరి 29 ప్రభాతవార్త**

గ్రామపంచాయతీలో మల్టీ పర్పస్ వర్కర్లుగా పనిచేస్తున్న అర్హులైన వారందరికి ప్రమాదభీమా వర్తింప చేసేందుకు జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్‌రెడ్డి సర్క్యులర్ జారీ చేయడం పట్ల జిల్లా గ్రామపంచాయతీ ఎంప్లాయీస్, వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పోలే సాంబయ్య హర్షం వ్యక్తం చేశారు. శనివారం స్థానికంగా సిఐటీయు జిల్లా అధ్యక్షులు సిహెచ్ లక్ష్మినారాయణతో కలిసి ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్లకు ప్రమాదభీమా వర్తింప చేసేందుకు గ్రామపంచాయతీలు తీర్మానాలు చేసి పంచాయతీల్లోని ఏ నిధుల నుండైనా భీమా ప్రీమియం వచ్చేనెల 15లోగా చెల్లించడంతో పాటు వాటిని ప్రీమియం ప్రతి ఏడాది క్రమం తప్పకుండా రెన్యూవల్ చేయాలన్నారు. వారి వెంట

# శ్రీముత్యాలమ్మ జాతరకు ఏర్పాట్లు ముమ్మరం

**-ఫిబ్రవరి 6 నుండి 14 వరకు 9 రోజుల పాటు 22వ జాతర**

**-భారీగా తరలిరానున్న భక్తులు**

**-రెండు సంవత్సరాలకు ఒక్కసారి జరిగే జాతరలో మొక్కుబడులు తీర్చుకోనున్న భక్తులు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

భద్రాచలం ఏజెన్సీలో దుమ్ముగూడెంలో శ్రీముత్యాలమ్మ అమ్మవారి 22వ జాతర నిర్వహణకు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లను ముమ్మర పరిచారు. దుమ్ముగూడెంలో తరతరాలుగా వెలసిన గ్రామదేవత శ్రీముత్యాలమ్మ అమ్మవారి 22వ జాతరను ఫిబ్రవరి 6వ తారీఖు నుండి 14వ తారీఖువరకు 9 రోజుల పాటు నిర్వహించేందుకు దేవాలయ కమిటీ,





గ్రామపెద్దలు అన్ని సన్నాహాలు ఏర్పాట్లను ముమ్మర పరిచారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒక్కసారి మాఘమాసంలో శ్రీముత్యాలమ్మవారి జాతరను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఏర్పాట్లను ముమ్మర పరిచారు. శ్రీముత్యాలమ్మ అమ్మవారిపై భక్తులకు ఎంతో ప్రగాఢ విశ్వాసం, నమ్మకం ఉండడం వల్ల అంచెలంచెలుగా అమ్మవారి దేవాలయం అభివృద్ధి చెంది రాష్ట్రం నలుమూలలే కాకుండా ఇతర రాష్ట్రాల భక్తులు సైతం అమ్మవారిని దర్శించుకోవడానికి దుమ్ముగూడెం వస్తుంటారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒక్కసారి 9 రోజుల పాటు ఎంతో వైభవంగా అమ్మవారి జాతర జరుగుతుంది.

**-ఉచిత అన్నదానం**

9 రోజుల పాటు నిర్వహించే ఈ జాతరలో దేవాలయానికి వచ్చే భక్తులందరికి ఉచిత అన్నదానాన్ని దేవాలయ కమిటీ నిర్వహిస్తుంది. వేలాదిగా వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అమ్మవారి దర్శనం, తీర్థప్రసాదాలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించడం పట్ల భక్తులు ఎంతో ఆనందంగా అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులను చెల్లించుకుంటారు. అలాగే జాతర జరిగే 9 రోజుల పాటు రాత్రి సమయంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రేక్షకులను అలరిస్తుంటాయి.

**-ఘనంగా మూడు ఉరేగింపులు**

అమ్మవారి ప్రతిరూపాలైన గరగలను మగవారు ఆడవేషం వేసుకుని గరగలను తలపై పెట్టుకుని మేళతాళాలు, భాజభజంత్రీల నడుమ, మూడవ రోజు, 6వ రోజు, 9వ రోజు మూడు ఊరేగింపులుగా గ్రామంలో నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ ఊరేగింపు కార్యక్రమంలో అమ్మవారి ప్రతిరూపాలైన గరగలను గ్రామంలో ప్రతి గడప వద్దకు వెళ్లగా భక్తులు గరగలకు హారతులు ఇస్తూ పూజలు నిర్వహిస్తుంటారు. అమ్మవారే తమ గడప వద్దకు వచ్చినంత ఆనందంగా భావించి పూజలు నిర్వహిస్తుంటారు. ప్రతి రెండు సంవత్సరాలకు వచ్చే ఈ జాతరకు ఎంతో మంది భక్తులు ఎదురుచూస్తూ .. దేశంలో ఏ మూల ఉన్న దుమ్ముగూడెం గ్రామం వచ్చి జాతర సమయంలో తమ మొక్కులను చెల్లించుకుంటారు. ముత్యాలమ్మ అమ్మవారి జాతరలో ప్రముఖులు కూడా వచ్చి అమ్మవారిని దర్శించుకుని పూజలు చేస్తుంటారు.

**-ఏర్పాట్లు ముమ్మరం**

దుమ్ముగూడెం గ్రామంలో నిర్వహించే శ్రీముత్యాలమ్మ అమ్మవారి 22వ జాతరకు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లను ముమ్మర పరిచారు. అమ్మవారి దర్శనం సులభంగా దక్కేందుకు క్యూలైన్‌లను నిర్మించారు. చలువ పందిళ్లు, వివిధ రంగులతో అమ్మవారి దేవాలయాన్ని ముస్తాబు చేశారు. అమ్మవారి జాతరలో భారీ సెట్టింగ్‌లు, విద్యుత్ దీపాలు, స్వాగతం బోర్డులను ఏర్పాటు చేశారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో శానిటేషన్ పనులు ముమ్మర పరిచారు. ఏది ఏమైనా రెండు సంవత్సరాలకు ఒక్కసారి వచ్చే శ్రీముత్యాలమ్మ అమ్మవారి జాతరను తిలకించేందుకు రెండు కళ్ళు చాలవు అనడంతో అతిశయోక్తి లేదు.

**-జాతరను విజయవంతం చేయండి**

**-ఆలయ చైర్మన్ చుక్కా గణేష్‌రెడ్డి**

దుమ్ముగూడెం గ్రామంలో జరగనున్న శ్రీముత్యాలమ్మ అమ్మవారి 22వ జాతరకు వేలాదిగా భక్తులు తరలి వచ్చి జాతరను విజయవంతం చేయాలని ఆలయ చైర్మన్ చుక్కా గణేష్‌రెడ్డి భక్తులకు విజ్ఞప్తి చేశారు. జాతరను 9 రోజుల పాటు అంగరంగవైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు ముమ్మర పరిచామని, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా శానిటేషన్ పనులు, త్రాగునీరు, అన్నప్రసాద కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు 9 రోజుల పాటు వచ్చిన భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని రాత్రి సమయంలో వివిధ సాంస్కృతి కార్యక్రమాల్లో ఏర్పాటు చేశామని భక్తులు తాము చెల్లించే మొక్కుబడులను దేవాలయ కమిటీకి అందజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.





## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



## జూలూరుపాడులో మాజీ ఎంపీ పొంగులేటి పర్యటన

జూలూరుపాడు, జనవరి 29 - ప్రభాతవార్త:



మండలంలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం పర్యటించారు. మండలంలోని గుండెపుడి, అనంతారం, గ్రామాల్లో ఆయన పర్యటించి మృతుల కుటుంబాలను పరామర్శించారు. ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన జర్నలిస్టు కాళ్లూరి యతిరాజ్‌కుమార్ కుటుంబాన్ని పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అదే గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సీనియర్ గుమస్తా సిరోజు వెంకటేశ్వర్లు కుటుంబాన్ని పరామర్శించారు. లేళ్ల వెంకటరెడ్డి, దుద్దుకూరి మధుసూధన్‌రావు, ధరావత్ రాంబాబుతో పాటు అభిమానులు పాల్గొన్నారు.

## దివ్యోత్సవంలో పాల్గొన్న పొంగులేటి

కొత్తగూడెం, జనవరి 29 - ప్రభాతవార్త:



జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్‌లో జరిగిన దివ్యోత్సవం, దివ్యాంగ మిత్రుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దివ్యాంగుల సాంస్కృతిక కార్యక్రమాలను ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో ఊకంటి గోపాలరావు, తూము చౌదరి, ఆళ్ల మురళి, తుళ్లూరి బ్రహ్మయ్య, పిచ్చిరెడ్డి, టీబీజీకేఎస్ రజాక్, చీకటి కార్తీక్, బండా వెంకటేశ్వర్లు, గౌస్ భాయ్, సత్యనారాయణరెడ్డి, తాండ్ర నాగబాబు, ఆయూబ్‌ఖాన్, బాలపాసి, దుర్గారాశి సతీష్, కలకోటి రాజు, ఎంవీ రెడ్డి, రాము, అడపా నవీన్, నిరంజన్‌రెడ్డి, ప్రవీణ్, వరప్రసాద్‌లు పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటుచేయాలి

– గోపా జిల్లా అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ గౌడ్

*మహబూబాబాద్, ప్రభాతవార్త:*

జిల్లా కేంద్రంలో లయన్స్ క్లబ్ భవనంలో గౌడ అఫిషియల్స్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను గోపా జిల్లా అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ గౌడ్ ఆదివారం ఆవిష్కరించారు. గోపా జిల్లా అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో టియుడబ్ల్యుజె (ఐజెయు) జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్, గోపా రాష్ట్ర నాయకులు బిక్కి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని





ఏర్పాటుచేయాలని అందుకు గోపా ఆధ్వర్యంలో కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు గౌడ సామాజిక వర్గంలో ప్రతిభ కలిగి ఉండి ఆర్థిక ఇబ్బందులతో అవకాశాలు కోల్పోతున్నవారికి గోపా అండగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జాతీయ స్థాయిలో ఉత్తమ సర్పంచ్‌గా ఎన్నికైన తొర్రూరు మండలం వెంకటాపురం గ్రామ సర్పంచ్ శీలం లింగన్నను అభినందించారు. అదేవిధంగా జాతీయ స్థాయిలో షూట్‌బాల్ పోటీలకు ఎంపికైన నెల్లికుదురు మండలానికి చెందిన జాహ్నవిని సత్కరించి ఆర్థిక సాయం అందచేశారు. జైపూర్‌లో జరిగే ఈ పోటీలో మంచి ప్రతిభ ప్రదర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో గోపా జిల్లా కార్యదర్శి బెల్లంకొండ శ్రీనివాస్ గౌడ్, కోశాధికారులు, గోపా తొర్రూరు, మహబూబాబాద్ డివిజన్ అధ్యక్షులు, కార్యదర్శులు, గోపా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బొడ్రాయి పండుగను విజయవంతం చేయాలి

**- మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి**

*మహబూబాబాద్, ప్రభాతవార్త:*

పట్టణంలో ఫిబ్రవరి 5న నిర్వహించే బొడ్రాయి పున:ప్రతిష్టాపనలో భాగంగా ఆదివారం మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫిబ్రవరి 1వ తేది నుండి 5వ తేదీ వరకు జరగనున్న బొడ్రాయి పున:ప్రతిష్టాపన కార్యక్రమాలను వివరిస్తూ గోడపత్రికలను ఆవిష్కరించారు. 1న బొడ్రాయి శోభాయాత్ర, 2న పాత బొడ్రాయి తీయడం, 3వ తేదీ మధ్యాహ్నం 2 గంటల నుండి 4వ తేదీ మధ్యాహ్నం 2 గంటల వరకు నిరంతరం జలాభిషేకం, సాయంత్రం 5 గంటలకు యాగశాల వద్ద కుంకుమ పూజ కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమం, 5వ తేదీ



ఉదయం 4:49 ని॥లకు బొడ్రాయి పున: ప్రతిష్టాపన, ఉదయం 8 గంటలకు కులానికి ఒక బోనం బొడ్రాయి వద్దకు తీసుకురావాలి, ఉదయం 9:30 నుండి 11 గంటల వరకు బలిముద్ద వేయడం జరుగుతుంది. ఆ సమయంలో అష్టదిగ్బంధనం చేయడం వలన గ్రామ పొలిమేరల వద్ద రాకపోకలు నిలిపివేయబడును. ఉదయం 11 గంటల తరువాత సమీప గ్రామ దేవతల వద్ద యాటలు, కోళ్ళు కోసుకోవాలి. బొడ్రాయి వద్ద జంతుబలులు చేయరాదన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బొడ్రాయి పున:ప్రతిష్టాపన కొరకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని, పట్టణ పరిధిలోని ప్రతి ఒక్కరు బొడ్రాయి పున:ప్రతిష్టాపన మహోత్సవాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండి. ఫరీద్, నాయకులు మార్నేని వెంకన్న, పర్కాల శ్రీనివాస్ రెడ్డి, మాలె నాగేశ్వరరావు, గద్దె రవి, ఎడ్ల రమేష్, అజయ్ సారథి, సూర్నపు సోమయ్య, పిల్లి సుధాకర్, ఆకుల హరిప్రసాద్, కౌన్సిలర్లు ఎడ్ల వేణుమాధవ్, కర్పూరపు గోపి, గోగుల రాజు, పోతురాజు రాజు, మార్నేని రఘు, గుండా రాజశేఖర్, దాసరి రావిష్, యాళ్ల పుష్పలత, బి. నీరజ, విజయమ్మ, బాలు, బుజ్జి వెంకన్న, దౌలాగర్ శంకర్, ఖలీల్, నిమ్మల శ్రీనివాస్, కుల సంఘ పెద్దలు, మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రామిక మహిళలు హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలి

*మహబూబాబాద్ న్యూస్‌సెంటర్, ప్రభాతవార్త:*

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాల వలన మహిళల హక్కులు కాలరాయడంతో భద్రత లేక దౌర్జన్యాలు పెరిగిపోయాయని శ్రామిక మహిళలు హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జి. సరోజ అధ్యక్షతన శ్రామిక మహిళ జిల్లా స్థాయి సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు



జీతం లేని సేవ, సంరక్షణ, పౌష్టికాహారం అందించే పనులు చేస్తున్న స్కీంవర్కర్లను కార్మికులుగా గుర్తించకుండా కనీస వేతనాలు అమలు చేయకుండా ప్రభుత్వాలు శ్రమదోపిడీకి పాల్పడుతున్నాయని విమర్శించారు.

పని ప్రదేశాల్లో శ్రామిక మహిళల వేతనాలు, గౌరవం, పదోన్నతుల విషయంలో తీవ్ర వివక్షకు, అవమానాలకు గురవుతున్నారని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు శ్రమకు తగిన గుర్తింపు ఇవ్వాలని, పురుషులతో సమానంగా కనీస వేతనాలు చెల్లించాలని,

సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ చింత మౌనిక, కో కన్వీనర్లు గుగులోతు సరోజ, తోట పుష్ప, నాయకులు కృష్ణవేణి, సంధ్య, శోభ, ఉమ, భాగ్యమ్మ, రేణుక , అరుణ, స్వప్న, రవళి, లలిత, సునీత, తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 3న మండల సభ

*మహబూబాబాద్ రూరల్, జనవరి 29, ప్రభాతవార్త:*

ప్రతి మూడు నెలలకొకసారి మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న సమస్యలపై చర్చించేందుకు వచ్చే నెల 3న మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశంనిర్వహిస్తామని ఎంపీడీవో వెంకటేశ్వర్లు తెలిపారు. సమావేశానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు హాజరు కావాలని కోరారు.

## ప్రజా సంక్షేమ పాలన కాంగ్రెస్‌తోనే సాధ్యం

*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*

ఇల్లెదంఁ నియోజకవర్గం ఇల్లెందు మండలం పూబెల్లి గ్రామ పంచాయితీ నందు రాహుల్ గాంధీ పాదయాత్ర సందేశాన్ని గడపగడపు తీసుకెళ్తున్నట్లు నియోజకవర్గ నాయకులు చీమల వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ మేరకు ఆదివారం పూబెల్లిలో రాహుల్ గాంధీ సుదీర్ఘ పాదయాత్ర, బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతున్న అంశాలతో కూడిన కరపత్రా లను ప్రజలకు అందజేస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకొస్తున్నట్లు చీమల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎ జలీల్, తాడెం సామ్రాట్, పులి సైదులు, ఎట్టి హరికృష్ణ, ధన్‌సింగ్, ధనసరి రాజు, సుదిమళ్ల ఊకే కృష్ణ, మూతి ఎల్లమ్మ, మచ్చ సమ్మక్క, పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఏజెన్సీలు సింగరేణి విద్యుత్తు స్తంభాలపై వేసిన కేబుల్స్ తొలగించాలి : జీఎం

*ఇల్లెందు, ప్రభాతవార్త :*



సింగరేణి ఇల్లెందు ఏరియాలో సింగరేణి సంస్థ ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలపై ఉన్న ఇంటర్నెట్, కేబుల్ టీవీల కేబుల్స్ తొలగించాలని ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు తెలిపారు. ఆదివారం జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తరచూ జరుగుతున్న తనిఖీల్లో భాగంగా ఒక ఇంటర్నెట్ ప్రొవైడర్ కేవీ ఇండస్ట్రియల్ ఫీడర్‌పై (ఓఎఫ్‌సీ) కేబుల్ వేస్తున్నట్లు గుర్తించామన్నారు. ఆ పనిని వర్క్ షాపు సిబ్బంది అడుకున్నారని, ఆ కేబల్ బండిల్‌ను భద్రతా సిబ్బందితో తొలగించామన్నారు. కాలనీల్లో 33 కేవీ, 3.3 కేవీ స్తంభాలపై టీవీ నెట్వర్క్ కేబుళ్లు వేసినట్లు గుర్తిం చామన్నారు. 33 కేవీ, 3.3 కేవీ కరెంట్ స్తంభాలు చాల ప్రమాదకరమని, వాటిపై పని చేసేటప్పుడు వారి ప్రాణాలకే ప్రమాదమని తెలిపారు.

## ఉపాధి రంగాలలో రాణించాలి



*మరిపెడ, జనవరి 29, ప్రభాతవార్త:*

యువతీ యువకులు స్వయం ఉపాధి రంగాలను ఎంచుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని ఆనెపురం గ్రామంలోని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ హనుమాన్ టౌన్‌షిప్ వెంచర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవారి సొంతింటి కల నెరవేర్చడానికి ఈ వెంచర్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అందరికీ అందుబాటులో ధరలు ఉండేవిధంగా చూడాలని శ్రీనివాసరావును కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు, జెడ్పీటీసీ తేజావత్ శారదా రవీందర్, ఎంపీపీ గుగులోతు అరుణ రాంబాబు, సర్పంచ్ సూర్య నాయక్, నీలకుర్తి గ్రామ సర్పంచ్ శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



*మరిపెడ, జనవరి 29, ప్రభాతవార్త:*

మున్సిపాలిటీ కేంద్రంలో 1984–85 సంవత్సరంలో జెడ్పీఎస్ఎస్ మరిపెడలో విద్యనభ్యసించిన విద్యార్థినీ విద్యార్థులు ఆదివారం రామసహాయం సురేందర్ రెడ్డి ఫంక్షన్ హాలులో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని పురస్కరించుకొని ఆనాడు చదువులు నేర్పిన గురువులను శాలువలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. విద్యార్థులు ఆనాటి చిలిపి పనులు గుర్తుకు తెచ్చుకొని ఆనందంతో మురిసిపోయారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకొని నాటి నుండి నేటివరకు ఉన్న కష్టసుఖాలను పంచుకున్నారు. పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయం చేస్తామని ప్రకటించారు. ఆనాడు చదువులమ్మ ఒడిలో చదువుకున్న చదువు, ఆడుకున్న ఆట పాటలు అన్నీ నేడు గుర్తుకొస్తున్నాయంటూ ఆనంద భాష్పాలతో వారివారి గత అనుభవాలను నెమరువేసుకున్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో మల్లయ్య, రషీమియా, గిరిధర చారి, ఎస్‌కె. ముస్తఫా, డిఎస్ వెంకన్న, మంజుల, విమల, వెంకటేరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అమెరికాలో ఉన్నా తండా జ్ఞాపకాలు

**- 60 సం॥లు గుర్తులను నెమరువేసుకున్న తండ వాసులు**

*మహబూబాబాద్ రూరల్, జనవరి 29, ప్రభాతవార్త:*

గత కొన్ని సంవత్సరాల క్రితం ఈ ప్రాంతంలో నివసించి జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు గుండ్లబోడు తండాకు చెందిన ధరావత్ భద్రు, లాలు, భద్రం, సేవిర్యా కుటుంబ సభ్యులను పలకరించి వారి కష్టసుఖాలు తెలుసుకున్న రాంబాబు తండ వాసులను కలుసుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. ఆదివారం శనిగపురం ప్రాంతానికి చెందిన రాంబాబు వారి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ తను గత 60 సం॥ల క్రితం అమెరికాలో స్థిరపడ్డప్పటికీ ఈ ప్రాంతంలో ఉన్న పాత జ్ఞాపకాలు గుర్తుకొస్తున్నాయని ఆనాడు మా వద్ద పాలేరుగా పనిచేసిన వారి కష్టసుఖాలు తెలుసుకోవడం జరిగిందన్నారు. దీంతో తండవాసులు సేవాలాల్ సేన నాయకులు ధరావత్ వెంకన్న, గుగులోతు నందాలాల్ నాయక్, బహుజన పూజారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాబూరావు, మాజీ సర్పంచ్ రాజు నాయక్, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# ఆదర్శ ప్రాయుడు డాక్టర్ బిఆర్ అంబేడ్కర్

నర్సింపహులపేట, జనవరి 29, ప్రభాతవార్త



కులమతాలకు అతీతంగా చైతన్యానికి కృషిచేసిన మహానీయుడు, ఆదర్శ ప్రాయుడు డాక్టర్ బిఅర్ అంబేడ్కర్ అని రాష్ట్ర మానవహక్కుల కమీషన్ చైర్మెన్ గుండా చంద్రయ్య అన్నారు. ఆదివారం మండలంలోని బొజ్జన్నపేట గ్రామ అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైయ్యారు. మొదటగా మండల కేంద్రంలోని శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బొజ్జన్నపేట గ్రామంలో ఇంటియన్ ఇండియన్ డిఫెన్స్ అకౌంట్స్ సర్వీసెస్ అధికారి పిఎన్ మూర్తి,స్దానిక యువజన సంఘం నాయకులతో కలిసి మాట్లాడుతూ...ఆదునిక ప్రపంచ చరిత్రలో అంబేడ్కర్‌లాంటి గొప్ప మహానీయ వ్యక్తిలేడన్నారు. విదేశాల్లో బారిష్టర్, ఆర్థిక సంస్కరణలకు సంబందించిన విద్యను అభ్యసించిన అంబ్కేడర్ తన కొరకు కాకుండా భారతదేశం చరిత్రను మార్చడానికి ఇండియాకు వచ్చి భారతదేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహానీయుడు అని కొనియాడారు. నేడు ఇంత చిన్నగ్రామమైన బొజ్జన్నపేటలో ఇంటింటికి చందాలు వేసుకుని అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం పట్ల అభినందిస్తూ, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పీరినాకి రజిత, మహబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్, ఎంపిటీసి ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గుట్టయ్య, బిసి సంఘం జిల్లా అధ్యక్షులు వేణు, బిఎస్పీ జిల్లా ఇంచార్జీ దార్ల శివరాజ్, జాతీయ మాలమహానాడు నెల్లికుదురు మండల అధ్యక్షులు కారం ప్రశాంత్, అంబేడ్కర్ యువజన సంఘం గ్రామ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కవులు సమాజానికి జవసత్వాలు

## -ప్రముఖ గజల్ గాయకుడు గజల్ శ్రీనివాస్

నర్సింపహులపేట, జనవరి 29, ప్రభాతవార్త

కవులు సమాజానికి జవసత్వాలు అని ప్రముఖ గజల్ గాయకుడు గజల్ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండలంలోని పెద్దనాగారం గ్రామంలో ఎస్‌కెఎస్ వేడుకలు మందిరంలో వికాస వేదిక సాహిత్య సంస్థ మహబూబ్‌నగర్ జిల్లా అద్యక్షుని ఆధ్వర్యంలో శతాధిక కవి సమ్మెళనం 2023వ సంవత్సరాన్ని పురస్కరించుకుని నాలుగు పుస్తకాలను ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ...సాహిత్య రంగంలో ఎన్నో నూతన ఒరవుడలకు శ్రీకారం చేడుతూ నాటి కవులు రాసిన పుస్తకాలను, నేటి ముందు తరంవారు ఆదర్శంగా తీసుకో వాలన్నారు. నేడు కవితా మార్గాన్ని ఎన్నుకున్న కవులు తమ కవిత్వ సమాచారాన్ని సరళంగా, క్లుప్లంగా,సూటిగా, నిగూడంగా ఉన్న టువంటి పదాలను ఎన్నుకుని జివిత సత్యాలు, నీతి వాక్యాలు సామాన్య ప్రజలకు అర్థమయ్యే విధంగా రచించాలన్నారు. మంచి పూల అనే పుస్తకానిని రచించిన రచయిత ఎండి జహీరుద్దీన్, సాధనాలు రచించిన సాధనాలు సాహితీ సౌరబాలు, గుండె చప్పుడు రచించిన కొంపెల్లి రామయ్య, లెనిన్ శ్రీనివాస్ రచించిన కలలు చెదిరిన కళ్ళు అనే నాలుగు పుస్తకాలను వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి టేకుల సుశీల యాదగిరిరెడ్డి, సర్పంచ్‌లు బొబ్బ సోమిరెడ్డి, పులిచింతల కళావతి, వికాస వేదిక అధ్యక్షుడు సాధనాల వెంకటస్వామి, ఉస్మానియా యూనివర్సీటీ అసిస్టెంట్ ప్రొపేసర్ చలమల్ల వెంకటేశ్వర్లు, జాషువా సాహిత్య వేదిక అధ్యక్షులు శ్రీనివాస్‌రావు, ముక్క సత్య నారాయణ, కొంపెల్లి రామయ్య, ఎండి జహురుద్దీన్, పుల్లయ్య, అంగోతు జయవాసు, కొత్త శంకర్‌రెడ్డి, కాంతీశ్వర్‌రావు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నర్సింపహులపేట, జనవరి 29, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1990..91 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన విద్యార్థుల పూర్వ విద్యార్ధుల సమ్మేళనంను ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. బాల్యంలో విద్య నేర్పిన గురువులు ఎచ్‌ఎం సుధాకర్, ఉపాధ్యాయులు మల్లారెడ్డి, స్వామి, రవీందర్, యాదగిరి, కొండారెడ్డి, లచ్చిరెడ్డి, సోమిరెడ్డి, యాకిరెడ్డి, గండి బిక్షంలను శాలువాలతో సన్మానించారు. అనంతరం పూర్వ విద్యార్థులు వేదికపై మాట్లాడుతూ...దాదాపు 32 సంవత్సరాల తరువాత ఒకరినొకరు కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఒకరినొకరు కలుసుకుని నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సలుగు నాగన్న, యుగేందర్, నరసింహారెడ్డి, వెంకటరమణ, నరసయ్య, జినుకల రమేష్, రంగన్న, బిక్షం, కృష్ణ, సాయి కృష్ణ, చికటి రమేష్, మంగిలాల్‌చ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# వేధింపులపై మౌనం వీడాలి

నూతనకల్, జనవరి 29, ప్రభాతవార్త:



బాలికలు తాము ఎదుర్కొంటున్న హింసలపై మౌనం వీడి మాట్లాడాలని ఎంవీ ఫౌండేషన్ మండల బాద్యతలు చిప్పలపల్లి రవి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని యడవెల్లి గ్రామంలో ఎంవీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కిషోర బాలికల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో లైంగిక నేరాల నుండి బాలల రక్షణ చట్టంపై అవగాహన కల్పించారు. బాలికల పట్ల తదేకంగా చూడడం, ద్వంద్వ అర్థాలు వచ్చి మాటలు మాట్లాడడం, సైగలు చేయడం, వెంబడించడం, బూతు సాహిత్యం చూపించటం, షేర్ చేయడం వంటివి లైంగిక వేధింపుల కిందకి వస్తాయని తెలిపారు. వేదింపులకు గురైతే విషయం తల్లిదండ్రులకు స్నేహితులతో పంచుకోవాలని, తద్వారా పరిష్కారం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కిషోర్ బాలికల ప్రతినిధులు, కొరివి అంజలి, బి. శిరీష, సాయి ప్రియ, డి. అనూష, ది. దివ్య, చందన, వైష్ణవి, వర్షిత, భవాని తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

# ఆటో బొల్తా, పలువురికి గాయాలు

నర్సింపహులపేట, జనవరి 29, ప్రభాతవార్త



ఆటో బొల్తాపడి పలువురికి గాయాలైన సంఘటన రామన్నగూడెం రహదారి వద్ద చోటుచేసుకుంది. స్ధానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కొమ్ముల‌వంచ గ్రామానికి చెందిన రోజువారి వ్యవసాయ కూలీపనులు మిర్చి ఏరడానికి ఆటోలో రామన్నగూడెం వెళ్ళరు.పనులు ముగించుకుని తిరిగివస్తున్న క్రమంలో రోడ్డుపైకి చెట్లపొదల్లోనుండి గేదె ఒక్కసారి అడ్డు రావడంతో అటో అదుపుతప్పి బొల్తాపడింది. ఈ ఘటనలో కొమ్ముల‌వంచ గ్రామానికి చెందిన ఐదుగురికి తీవ్రగాయాలు కాగ సమాచారం తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్దలానికి చేరుకుని బాదితులను మానుకోట ఏరియా అస్పత్రికి తరలించారు.

# క్రీడాకారుణికి రూ.20వేలు చేయూత

నెల్లికుదురు, జనవరి 29, ప్రభాతవార్త



మండల కేంద్రానికి దొనికెన రమేష్ దంపతుల కూమార్తె దొనికెన జిహ్నవి షూటింగ్‌బాల్ గెమ్‌లో ఇంటర్నేషనల్‌కు ఎంపికైయ్యింది. నిరుపేద కుటుంబానికి చెందిన దొనికెన జిహ్నవి ఇంటర్నేషనల్ షూటింగ్‌బాల్ గెమ్‌లో పాల్గొనడానికి వెళ్ళస్థితిలో లేక ఇబ్బందులు పడ్తుండటంతో విషయం తెలుసుకున్న మహబూబాబాద్ మాజీ జడ్పిటీసిలు దంపతులు జెన్నారెడ్డి పద్మజ,వెంకటేశ్వర్ల చేతుల మీదుగా రూ.20వేలను స్దానిక విశ్రాంతి భవనంలో ఆదివారం అందచేసి అర్థికంగా ఆదుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు స్దానిక మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు,నాయకులు పెరుమాండ్ల గుట్టయ్య, రత్నపురం యాకయ్య, చట్ల యాకయ్య, మద్ది రాజేష్, కోల ఎల్లయ్య, ఆకుల కోంరెల్లీ, ఎచ్ మల్లేష్, వెంకన్న, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# గౌతమబుద్దుని విగ్రహావిష్కరణ

ముధోల్, ప్రభాతవార్త :

లోకేశ్వరం మండలంలోని కనకాపూర్ గ్రామంలో అంబేద్కర్ సంఘం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన 25 అడుగుల గౌతమ బుద్దుని విగ్రహాన్ని ఆదివారం రోజు రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ మనుమడు, భారతీయ బౌద్ద మహాసభ జాతీయ కార్య నిర్వాహక అధ్యక్షుడు భీంరావు యశ్వంత్‌రావు అంబేద్కర్, బౌద్ద బిక్షువులు, ముధోల్ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజహితం కోసం సర్వ సుఖాలను త్యాగం చేసిన మహోన్నతుడు గౌతమబుద్దుడని కొనియాడారు. మానవ వికాసానికి హేతుబద్దమైన గొప్ప జీవన మార్గాన్ని ఆయన ప్రపంచానికి అందించారని కీర్తించారు.



# సిద్ధమవుతున్న చింతలగట్టు

**I నుండి మినీ జాతర**

**నాలుగు రోజుల పాటు భక్తుల సందడి**

**గూడూరు, జనవరి 29, ప్రభాతవార్త**

సమ్మక్క పున్నమిగా చెప్పుకునే మాఘ శుద్ధ పౌర్ణిమ తిథి వనదేవతలను కొలుచుకునే భక్తులకు ఎంతో ప్రీతి పాత్రమైనది. సమ్మక్క, సారాలమ్మ తల్లులకు పూజలు చేసి మొక్కులు చెల్లించుకునేందుకు ఆరోజు కోసం ఎదురు చూస్తుంటారు. ఆ తిథి కలిసివచ్చే విధంగా ప్రతి రెండు సంత్సరాలకోసారి మేడారంలో నాలుగు రోజుల పాటుజరిగే ప్రధాన జాతర విశిష్ఠత విశ్వ వ్యాప్తమైన విశయం మనుకు తెలిసిందే. దేశ వ్యాప్తంగా లక్షలాది మంది ఈజాతరకు తరలి వచ్చి వన దేవతలను కొలుచుకోవడం చూస్తూనే ఉన్నాం. మేడారం జాతరకు అనుబంధంగా అనేక ప్రాంతాల్లో కూడా సమ్మక్క, సారాలమ్మ తల్లులకు గద్దెలు ఏర్పాటు చేసి ఎక్కడికక్కడ జాతరలు నిర్వహిస్తున్న విశయం కూడా తెలిసిందే. ఏజెన్సీలోని గూడూరు మండలంలో కూడా మహబూబాబాద్ జాతీయ రహదారిపై వట్టెవాగు వద్ద అటవీ ప్రాంతంలో కూడా సమ్మక్క, సారాలమ్మ తల్లులకు గత కొన్ని సంవత్సరాలుగా పూజలు నిర్వహిస్తున్నారు. చింతలగట్టు జాతర పేరుతో పరిసర గ్రామాల ఆదివాసీలు ఈ జాతరకు శ్రీకారం చుట్టగా యేటేటా ఈ జాతరకు తరలి



వచ్చే భక్తుల సంఖ్య కూడా పెరుగుతున్నది. ఏపుగా ఎదిగిన వెదురు లంక వనం, పక్కనే ఉన్న వాగు ఈ జాతరకు ప్రాధాన్యతను తెచ్చిపెడుతున్నాయి. క్రమంగా జాతరకు వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతున్న క్రమంలో ప్రధాన జాతర మాత్రమే కాకుండా మేడారంలో జరిపినట్టుగా ప్రతి సంవత్సరం మాఘ మాసంలో మినీ జాతరను ఇక్కడ కూడా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఈ సంవత్సరం కూడా ఫిబ్రవరి 1 నుండి నాలుగు రోజుల పాటు జాతర నిర్వహణకు చింతలగట్టు ప్రాంతాన్ని సిద్ధం చేసు ్తన్నారు. విశాలమైన అటవీ విస్తీర్ణంలో దాదాపు రెండెకరాల మేర జాతర ప్రాంగణాన్ని ఏర్పాటు చేసారు. ఈ ప్రాంగణంలో సమ్మక్క, సారాలమ్మ తల్లుల గద్దెలతో పాటు పగిడిద్దరాజు, గోవిందరాజు, నాగులాంబ దేవతల గద్దెలు కూడా ఉన్నాయి. వీటిపై ఏరా ్వటు చేసిన శక్తి పీఠాలకు అలంకరణలు చేసి పూజించడం ఆనవాయితి.





జాతర ప్రారంభ సూచకంగా ఆదివాసీ సాంప్రదాయంలో ఈనెల 25న మండ మెలిగే వేడుకను కూడా జాతర నిర్వాహకులు ఘనంగా జరిపారు. కాగా జాతరకు తరలి వచ్చే భక్తుల సౌకర్యం ధృష్ట్యా జాతర ప్రాంగణాన్ని మరింత సిద్ధం చేస్తున్నారు. జాతర తేదీలతో పని లేకుండా అప్పుడే భక్తుల తాకిడి కూడా ఈ జాతరకు మొదలైంది. ఒకవైపు ఏర్పాట్లు జరుగుతుండగానే ఆదివారం పలువురు భక్తులు గద్దెల వద్ద తల్లులకు పూజలు జరిపి యాటపోతులు సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా జాతర ప్రధాన పూజారి దారం సిద్దు మాట్లాడుతూ గత సంవత్సరం నిర్వహించిన ప్రధాన జాతరకు వచి ్చనట్లు గానే ఈ సారి మినీ జాతరకు కూడా భక్తులు పెద్దెత్తున తరలివచ్చే అవకాశం ఉందని అన్నారు. జాతరకు వచ్చే భక్తుల అవసరాలను ధృష్టిలో పెట్టుకొని అందుకు అవసరమైన ఏర్పాట్లను జాతర కమిటి చేస్తున్నదన్నారు. జాతర నిర్వహణకు అటవీశాఖ అధికారులు కూడా సహకరిస్తున్నారన్నారు. జాతర సాంప్రదాయ రీతిలో ఫిబ్రవరి 1 నుండి తల్లులకు పూజలు ప్రారంభిస్తామని, 2, 3 తేదీల్లో భక్తుల తాకిడి ఉంటుందని తెలిపారు. గ్రామాల్లో జాతర గురించి కరపత్రాలు పంచుతూ ప్రచారం కూడా చేపట్టినట్లు సిద్దు తెలిపారు. భక్తులు పెద్దెత్తున తరలి వచ్చి మినీ జాతరను



# తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు

**గూడూరు, జనవరి 29, ప్రభాతవార్త**

అనారోగ్యంతో అర్ధాంతరంగా తనువు చాలించిన తండ్రికి తానే కొడుకై కూతరే తలకొరికి పెట్టి అంత్యక్రియలు నిర్వహించింది. వివరాలిలా ఉన్నాయి. గూడూరు పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతానికి చెందిన ఎదునూరి సాంబయ్య (40) గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో భాధ పడుతూ ఆదివారం ఉదయం మృతి చెందాడు. కాగా అతనికి సంతా నంగా 8వ తరగతి చదువుతున్న రమ్యశ్రీ అనే ఒక్కతే కూతురు ఉంది. కొడుకులు లేకపోవడంతో బంధువుల సూచన మేరకు రమ్యశ్రీ తన తండ్రికి తలకొరివి పెట్టి అంత్యక్రియలు నిర్వహించింది. ఇదిలా ఉండగా మృతుడు సాంబయ్య బిఆర్ఎస్ పట్టణ మాజీ అధ్యక్షుడు ఎదునూరి వెంకటేశ్వర్లు సోదరుడు కావడంతో మృతుడి కుటుంబ సభ్యులను మహబూబా బాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ పరామర్శించారు. మృతదేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. స్థానిక సర్పంచ్ రమేష్‌నాయక్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు భరత్‌కుమార్‌రెడ్డిలతో పాటు పలువురు నాయకులు కూడా పరామర్శించిన



వారిలో ఉన్నారు.

# చెరువులో మునిగి పశువులు మృతి

**గూడూరు, జనవరి 29, ప్రభాతవార్త**

దుక్కి దునే ్నందుకు ఉప యోగిస్తున్న ఆవులు రెండు చెరువులో మునిగి మృతి చెందిన సంఘటన మండలంలోని చిన్న ఎల్లాపురం శివారు హోముతండాలో ఆదివారం జరిగింది. తమకు పాడితో పాటు వ్యవసాయసాగుకు ఆధారంగా ఉన్న ఆవులు రెండు మృతి చెందిన సంఘటనను జీర్ణించుకోలేని ఆ రైతు కుటుంబం కన్నీరుమున్నీరైంది. తండావాసులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. పంచాయతి వార్డు సభ్యుడుగా ఉన్న హోముతండా రైతు ధరంసోతు శంకర్ అక్కడి తుమ్మలకుంట చెరువు పక్కనే ఉన్న తన పంటచేను సాగులో భాగంగా ఆదివారం ఉదయం గొర్రు కొట్టి ఆ తర్వాత ఆవులను కడిగేందుకు చెరువు వద్దకు తీసుకువెళ్లాడు. వాటిని అక్కడే ఉంచి వేరే పని



కొరకు పక్కకు వెళ్లిన శంకర్ మళ్లీ తిరిగొచ్చేటప్పటికి గొర్రుతో పాటు చెరువులోకి దిగిన ఆవులు లోతుకు వెళ్లి మునిగిపోయాయి. బయటకు తీసేలోపే అవి మృతి చెందాయని శంకర్ సోదరుడు సర్పంచ్ బాలునాయక్ తెలిపారు. ఆవు దూడలు సూడితో కూడా ఉన్నాయని, వాటి మృతితో తన సోదరుడు రూ.1.20లక్షల నష్ట పోయాడని తెలిపారు.

# గూడూరు వార్త

**గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం**

## వివాహ శుభకార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**గార్ల, జనవరి29 ప్రభాతవార్త:**

మండల పరిధి రాజుతండా గ్రామంలో బాణోత్ పాప వీరమ్మ దంపతుల కుమారుడి వివాహ కార్యక్రమంలో ఇల్లందు శాసనసభ్యురాలు బాణోత్ హరిప్రియనాయక్ దంపతులు ముఖ్యఅతిధులుగా పాల్గొని నూతన వధువరూలను ఆశీర్వదించారు. ఈసందర్భంగా నూతన దంపతులకు నూతన వస్త్రాలు అందించి కష్టసుఖాలను సమపాలల్లో అనుభవిస్తు కలకాలం కలిసిమెలిసి ఆదర్శంగా జీవించాలని దీవించారు. ఈకార్యక్రమంలో ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ బాణోత్ హరిసింగ్ నాయక్, బిఆర్ఎస్ మండల అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, టిబిజికెఎస్ ఉపాద్యక్షులు రంగనాథ్, ఇల్లందు పట్టణ 11వవార్డు కైన్సిలర్ చెరుపల్లి శ్రీనివాస్, పట్టణ ఉపాద్యక్షులు ఎన్. శ్రీనివాస్, భద్రాద్రి కొత్తగూడెం సోషల్‌మీడియా ఇన్‌చార్జి ఎంటెక్ మహేందర్, గార్ల ఎంపిటిసి శీలంశెట్టి రమేష్, రాజుత ండా సర్పంచ్ భూక్య రాంబాయి హరిలాల్, పుల్లూరు ఎంపిటిసి బాణోత్ మంజుల, మాజిసర్పంచ్ జాటోత్ రమేష్, ప్రజాప్రతినిధులున్నారు.

## సమాజ నిర్మాణంలో కులవృత్తుల పాత్ర కీలకం

**గార్ల, జనవరి29 ప్రభాతవార్త:**



ఆధునిక నాగరిక సమాజ నిర్మాణంలో కులవృత్తుల పాత్ర అత్యంత కీలకమైనదని మంగలి సంక్షేమ సేవాసంఘం మండల అద్యక్షులు జంపాల సతీష్ అన్నారు. మండల కేంద్రంలోని సంఘం కార్యాలయంలో ఆదివారం సంఘం ఆద్వర్యంలో నోఫా వార్షిక క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు కులవృత్తుల, చేతివృత్తుల సంక్షేమం కోసం మాయమాటలతో హామీలు ఇస్తు నెరవేర్చడంలో నిబద్దత లేకుండా పోయిందన్నారు. నాటి నుండి నేటి నాగరికత సమాజం వరకు కుల, చేతివృత్తులు ముఖ్యపాత్ర పోషిస్తున్నారని సూచించారు. తమవృత్తులతో సమాజానికి సేవలందిస్తు ఆర్థికంగా ఎదుగుదల లేక చితికి అనేక కుటుంబాలు అప్పుల బాధతో కృంగుతున్నారని, వారి అభ్యున్నతికి కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు బడ్జెట్‌లో 10శాత ం నిధులు కెటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నోపా లీగల్ సలహదారులు జంపాల విశ్వ, మండలిసంక్షేమ సంఘం మండల నాయకులు మంగళగిరి మాధవరావు, మేడిపల్లి సైదులు, దూదిపాల రఘురాం, తదితరులున్నారు.

## గీతకార్మికుడి కుటుంబాన్ని పరామర్శించిన కడియం

**చిల్పూర్, జనవరి29 ప్రభాతవార్త :**

చిల్పూర్ మండలం లింగంపల్లి గ్రామపంచాయతీ కొమ్ముగుట్ట గ్రామంలో మూడురోజుల క్రితం తాటిచెట్టుపైనుంచి కిందపడి మృతిచెందిన ఇందలకంటి కుమారస్వామి ఇంటికి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శిం ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగంపల్లి సర్పంచ్ ఏదునూరి రవీందర్, ఎంపీటీసీ కడియం ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్థులు, గౌడసంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మేడారంలో నిరంతర వైద్య సేవలు..!!

## కళ్యాణ మండపంలో తాత్కాలిక ఆసుపత్రి ఏర్పాటు

## వైద్యులు, సిబ్బంది అందుబాటులోనే ఉంటారు

## జాతర పరిసరాలలో విడిది చేసే భక్తులకు సైతం వైద్య సేవలు

## అత్యవసర వైద్యానికి ములుగు, వరంగల్ తరలింపు

## ఆసుపత్రిని ప్రారంభించిన పూజారి జగ్గారావు

## మెరుగైన వైద్యం అందించడానికి విస్తృత సేవలు

## జిల్లా వైద్యాధికారి అలెం అప్పయ్య వెల్లడి

**తాడ్వాయి, ప్రభాతవార్త :** మినీ జాతరను పురస్కరించుకుని వచ్చే లక్షలాది మంది భక్తులకు మేడారంలో నిరంతర వైద్య సేవలను అందించుటకు గాను తాత్కాలికంగా ఆసుపత్రిని ఏర్పాటు చేసినట్లు జిల్లా వైద్యాధికారి అలెం అప్పయ్య అన్నారు. మేడారంలోని కళ్యాణ మండపంలో తాత్కాలిక ఆసుపత్రిని ఏర్పాటు చేయగా పూజార్ల సంఘం అధ్యక్షులు సిద్దబోయిన జగ్గారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా అప్పయ్య మాట్లాడుతూ.. ఈరోజు నుంచి జాతర ముగిసే వరకు నిరంతర వైద్య సేవలు అందుతాయన్నారు. ఇందుకోసం వైద్యాధికారుల బృందం మలేరియా అధికారుల బృందం, మహిళా సిబ్బంది, ఆశా వర్కర్లు, అందుబాటులో ఉంటారని తెలిపారు. భక్తులకు సరిపడే వైద్యం చేసేందుకు కావలసిన మందులను తెప్పించమన్నారు. మేడారం జాతర పరిసరాలలో కూడా అవసరమైన చోట వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తాం అన్నారు. అంతేకాకుండా జాతర ప్రారంభం అయ్యేనందున ములుగు నుంచి మంగపేట వరకు ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేయనునట్లు తెలిపారు. అనారోగ్యానికి గురైన భక్తులకు ప్రమాదాలు జరిగిన భక్తులకు అత్యవసర వైద్యానికి ములుగు, వరంగల్ తరలిస్తాం అన్నారు. వైద్య సేవలను భక్తులు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ క్రాంతికుమార్, తాడ్వాయి, కాటాపురం, కొడిశాల వైద్యాధికారులు డిఎంఓ సంజీవయ్య, మాలేరియా సూపర్వైజర్ కలీల్, హెల్త్ అసిస్టెంట్లు చెల తిరుపతి, నాయక్, మొగిలిపెల్లి ముత్తయ్య మేడా అనిల్, పిహెచ్ఎన్ సమ్మయ్య స్టాఫ్ నర్స్ గుజ్జు లక్ష్మి, ఏఎన్ఎంలు రాజేశ్వరి, సునీత, చంద్రకళ, శ్రీవాణి, సిద్దబోయిన అనిత, పూజార్లు సిద్దబోయిన స్వామి, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.






# ఏసీడి చార్జీలను వెంటనే రద్దు చేయాలి

## మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి

**నర్సంపేట, జనవరి 29, ప్రభాతవార్త**

విద్యుత్ బిల్లుపై బిల్లులపై వసూలు చేస్తున్న ఏసీడి చార్జీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు రేవూరి ప్రకాష్‌రెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏసీడీ చార్జీల పేరుతో కరెంటు బిల్లుల నిర్బంధంగా వసూలు చేస్తూ పేద ప్రజల నడ్డి విరుస్తుందని తక్షణమే ఏసీడీ చార్జీలను రద్దు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఆదివారం నర్సంపేట పట్టణంలని ద్వారకపేటరోడ్డులోని ఆర్అండ్‌బి గెస్ట్‌హౌజ్ ముందు పార్టీ శ్రేణులతో కలిసి బిజెపి రాష్ట్ర నాయకులు మాజీ శాసన సభ్యులు రేవూరి ప్రకాష్‌రెడ్డి, ప్రజా పోరు దీక్ష నిరసన కార్యక్రమం చేపట్టారు. వరంగల్ జిల్లా పార్టీ అధ్యక్షులు కొండేటి శ్రీధర్, ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షులు ఎడ్ల అశోక్‌రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని దీక్షకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రేవూరి మాట్లాడుతూ కరెంటు చార్జీలు పెంచామని రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రభుత్వం ఏర్పడ్డ తరువాత ఏడు సార్లు విద్యుత్ చార్జీలు పెంచి సామాన్య ప్రజలపై భారం మోపారన్నారు. దేశంలో ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా 24గంటల కరెంటు ఇస్తున్నామని చెప్పిన ముఖ్యమంత్రి కేసిఆర్‌కు సమక్రమంగా కరెంటు అందక రైతులు రోడ్లమీదకి వచ్చి ధర్నాలు చేస్తున్న పరిస్థితి ఎందుకు వచ్చిందో చెప్పాలని, గిట్టుబాటు ధరల కోసం రైతులు నిలదీస్తే ఖమ్మంలో పోలీసులతో బేడీలు వేయించిన చరిత్ర టిఆర్ఎస్ ప్రభుత్వానిదని అన్నారు. పంటకు ఎకరాకు ఐదు వేలు రైతుబంధు ఇచ్చి అన్నింటికీ పరిష్కారం చూపానని గొప్పలు చెప్పుకుంటూ 2014కి ముందున్న సబ్సిడీలు అన్ని ఎత్తివేసారని రేవూరి ప్రకాష్‌రెడ్డి విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ నిధి నుండి సంవత్సరానికి 8వేల రైతులకు ఇస్తున్నదని, ఎరువుల మీద సబ్సిడీ ఇస్తున్నదని, ధాన్యం కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తూ రైతులకు ఆదుకుంటున్నదని అన్నారు. 2017 ఏప్రిల్ 13న ప్రగతి భవన్‌లో వచ్చే బడ్జెట్లో రైతులకు పూర్తిగా ఉచితంగా ఎరువులు అందిస్తామని చెప్పిన కేసిఆర్ ఐదు సంవత్సరాలు గడిచినా ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చలేదని రేవూరి ప్రకాష్‌రెడ్డి విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్రమోడి నాయకత్వంలో దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నదని తెలంగాణలో మోడి నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని తెలంగాణలో టిఆర్ఎస్‌కే ప్రత్యామ్నాయం బిజెపి మాత్రమే అని ప్రజలను మాయమాటలతో మోసపుచ్చడంలో ప్రపంచంలోనే కేసిఆర్ నెంబర్ వన్ అని రాష్ట్రంలో నియంతృత్వ, నిరంకుశ కుటుంబ పాలన సాగుతోందని టిఆర్ఎస్ పట్ల ప్రజలలో ఉన్న వ్యతిరేకతను గ్రహించిన కేసిఆర్ టిఆర్ఎస్ పార్టీని బిఆర్ఎస్‌గా మార్చి దేశాన్ని ఉద్ధరిస్తామని స్థాయిని మించి మాట్లాడుతు న్నారని ఇప్పటికే ప్రజలు వాస్తవాలను తెలుసు కున్నారని త్వరలో బిఆర్ఎస్‌కు వీఆర్ఎస్ ఇవ్వ దం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుడు ఎడ్ల అశోక్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని కార్యకర్తలు అందరూ ప్రజ లకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలన్నారు. ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని ప్రతి కార్యకర్త ఇప్పటి నుండి కష్టపడి పని చేస్తే వచ్చే ఎన్నికల్లో నర్సంపేట గడ్డ మీద బిజెపి జెండా ఎగురడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కరెంట్ ఏసీడీ ఛార్జీలను వెంటనే రద్దు చేయాలని లేని పక్షంలో బిజెపి పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని బిజెపి నేతలు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.






# సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**త్రిపురారం, జనవరి 29 ప్రభాతవార్త**

త్రిపురారం మండలం మర్రిగూడెం గ్రామానికి కుంచం జ్యోతికి ముఖ్యమంత్రి సహాయనిధి చెకు ను సర్పంచ్ బాల్తి పద్మ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదలకు మెరుగైన కార్పొరేట్ వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ఉపయోగప డుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు బాల్తి శ్రీనివాస్, బిట్టు శేఖర్, బిక్షమయ్య, అశోక్, జానకిరాములు పాల్గొన్నారు.

# కనీవిని ఎరుగని రీతిలో కమలాపూర్ అభివృద్ధి

## రూ. 49 కోట్లతో పలు అభివృద్ధి పనులు

## ఏర్పట్లను పరిశీలించిన మంత్రి దయాకర్‌రావు

## మంత్రి ఎర్రబెల్లితో పాటు పాల్గొన్న ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి, కలెక్టర్





**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:** కనీవినీ ఎరుగని రీతిలో కమలాపూర్ అభివృద్ధి జరుగుతున్నదని ప్రజలు ఊహించని విధంగా ఒకే రోజు 49 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు మంచి కేటిఆర్ మంగళవారం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ఆధ్వర్యంలో పార్టీలకు ప్రాంతాలకు రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి జరుగుతుందనడానికి ఇది నిదర్శనం అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. హనుమకొండ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం కమలాపూర్‌లో రూ. 49 కోట్లతో పలు అభివృద్ధి పనులకు కేటిఆర్ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారని మంత్రి తెలిపారు. హెలిప్యాడ్ సహా మంగళవారం కేటిఆర్ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్న ఆయా అభివృద్ధి పనులను మంత్రి ఎర్రబెల్లి ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, తదితర అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడారు.

**చేపట్టిన అభివృద్ధి అభివృద్ధి పనులు....**

కోటి 50లక్షలతో జర్నలిస్టులకు డబుల్‌బెడ్ రూం ఇండ్లకు కోటి 71లక్షలకు ఆర్టీసి బస్‌స్టాండ్‌కు, 25లక్షలతో ఎస్సీ కమ్యూనిటి హాల్, 25లక్షలతో అయ్యప్పగుడి, 30లక్షలతో పెద్దమ్మగుడి, 50లక్షలతో గౌడ సంఘం కమ్యూనిటీ హాల్, 30లక్షలతో మార్కండేయ గుడిలకు శంకుస్థాపనలు చేయనున్నారు. అలాగే 69 లక్షల 85వేలతో 10 వివిధ కుల సంఘాల భవనాల సముదాయానికి, 19 కోట్లతో ఎంపీజే బాలుర పాఠశాల, 20 కోట్లతో ఎంజెపి బాలకల, 2 కోట్లతో కస్తూర్బా, 2 కోట్ల 50 లక్షలతో ప్రభుత్వ జూనియర్ కాలేజి భవనాలను కేటీఆర్ ప్రారంభోత్సవం చేయనున్నారు. మొత్తం 49 కోట్లతో ఈ అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన గోగుల

**నర్సంపేట, జనవరి 29, ప్రభాతవార్త**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన నర్సంపేట ఫోటోగ్రాఫర్లు ఓదెల కళ్యాణ్, కొంపెల్లి శివకోటి కుటుంబాలను నర్సంపేట నియోజకవర్గ బిజెపి నాయకులు డా.గోగుల రాణాప్రతాప్‌రెడ్డి పరామర్శించి ఒక్కో కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మండల బిజెపి మాజీ అధ్యక్షులు గుడిపుడి రాధకృష్ణ, మహ్మదాపురం పిఎసిఎస్ వైస్ చైర్మన్ పాలడుగుల జీవన్, ఉపసర్పంచ్ నేదురు రాజేందర్, గురిజాల వార్డు మెంబర్ ఆముదాల రమేష్, ఇజ్జగిరి అశోక్, ద్వారకపేట బిజెపి యూత్ నాయకులు, వరంగంటి వెంకటేష్, గూడెపు రంజిత్, గోగుల సందీప్, నర్సంపేట ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

